# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 11-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక:167 పేజీలు:6 వెల: రూ.1/-


## జర్మన్ చర్చిలో కాల్పులు.. 8 మంది దుర్మరణం

న్యూఢిల్లీ, మార్చి 10:జర్మన్‌లోని ఓ చర్చిలో కాల్పుల కలకలం సంచలనంగా మారింది. ఈ ఘటనలో 8మంది అక్కడికక్కడే మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఈ కాల్పులు జరిగినట్టు సమాచారం. అయితే మృతుల సంఖ్య ఎంత అనేది పోలీసులు పక్కాగా చెప్పలేకపోతున్నారు.

ఘటనా స్థలంలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. స్థానికులు ఇళ్లల్లో నుంచి బయటకు రాకూడదని హెచ్చరించారు. కాల్పులు జరిగిన సమయంలో విట్నెస్ వర్గానికి చెందిన ప్రజలు బైబిల్ అధ్యయనం చేస్తున్నారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తి కూడా ప్రమాదవశాత్తు చనిపోయినట్టు తెలుస్తోంది.

## కవిత దీక్ష విరమణ - సంఘీభావం ప్రకటించిన పార్టీలకు ధన్యవాదాలు..




న్యూఢిల్లీ, మార్చి 10:మహిళా రిజర్వేషన్ బిల్లును నేటి పార్లమెంట్ సమావేశాలలో ఆమోదింపజేయాలని కోరుతూ,బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం చేపట్టిన నిరశన దీక్షను నేటి సాయంత్రం 4 గంటలకు విరమించారు.. కవితకు సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ, ఎంపీ కే కేశవరావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

హిళా రిజర్వేషన్ల బిల్లు కోసం తమ పోరాటం కొనసాగుతోందని, మహిళా రిజర్వేషన్ సాధించే వరకు విశ్రమించేది లేదని పేర్కొన్నారు. మోడీ సర్కార్ తలచుకుంటే ఈ బిల్లు పాసవుతుందన్నారు. డిసెంబర్‌లో పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు పోరాడుతూనే ఉంటామని,అలాగే బిల్లు ఆమోదరం కోసం రాష్ట్రపతికి కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు?కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చేపట్టిన దీక్షకు మద్దతు ఇచ్చిన పార్టీలకు కవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీక్షకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ మహిళా నేతలకు, విద్యార్థి నేతలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు కవిత. ఈ దీక్షకు మొత్తం 18 పార్టీలు సంఘీంభావం ప్రకటించాయి.

కవిత దీక్షలో ఆప్ నేతలు సంజయ్ సింగ్, చిత్ర సర్వార, నరేష్ గుజ్రాల్ (అకాలీదళ్) శివసేన ప్రతినిధులు, అంజుమ్ జావేద్ మిర్జా (పీడీపీ), షమి ఫిర్దౌజ్ (నేషనల్ కాన్ఫరెన్స్), సుస్మితా దేవ్ (టీఎంసీ), కేసీ త్యాగి (జేడీయూ), సీమా మాలిక్ (ఎన్‌సీపీ), కే.నారాయణ (సీపీఐ), సీతారాం ఏచూరి (సీపీఎం), పూజ శుక్లా (ఎస్‌పీ), శ్యామ్ రాజక్ (ఆర్ఎల్‌డీ), కపిల్ సిబల్, ప్రశాంత్ భూషణ్ సహా పలు విపక్ష పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న కొత్త సచివాలయం ప్రారంభం

హైదరాబాద్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయం ప్రారంభోత్సవ తేదీ ఖరారైంది. ఏప్రిల్ 30న కొత్త సచివాలయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు ఉదయం నూతన సచివాలయానికి వచ్చిన సీఎం... అక్కడి పనులను పరిశీలించారు. అనంతరం సచివాలయం ప్రారంభోత్సవ తేదీలపై నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 30న కొత్త సచివాలయం ప్రారంభోత్సవం జరుగనుంది. అలాగే జూన్ 2న అమరవీరుల చిహ్నం ఆవిష్కరణ జరుగనుంది. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజు అంటే ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించాలని కేసీఆర్ నిర్ణయించారు.కాగా... పాత సచివాలయాన్ని కూల్చి వేసి దాదాపు రూ. 617 కోట్లతో కనీవినీ ఎరుగని రీతిలో నూతన సచివాలయ నిర్మాణాన్ని అద్భుతంగా చేపట్టారు. అత్యంత ఖరీదైన ఫర్నీచర్, అత్యాధునిక వసతులతో, ఎంతో విలాసవంతంగా కొత్త సచివాలయ భవన నిర్మాణం జరిగింది. సచివాలయం పనులు దాదాపు పూర్తి అయ్యాయి.

## కొత్త సచివాలయం నిర్మాణ పనులు పూర్తి.. సంతోషం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, మార్చి 10: హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న నూతన సచివాలయం పనులను ముఖ్యమంత్రి కేసీఆం శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. తుది మెరుగులు దిద్దుకుంటూ ప్రారంభానికి సిద్ధమవుతున్న నూతన సచివాలయాన్ని చూసి సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్125 అడుగుల విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని కేసీఆర్ పరిశీలించారు.

శుక్రవారం మధ్యాహ్నం ప్రగతి భవన్ నుంచి బయల్దేరిన కేసీఆర్.. నేరుగా కొత్త సచివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చివరి దశకు చేరుకున్న ఎలివేషన్ పనులను, ఫౌంటేన్, గ్రీన్ లాన్, టూంబ్ నిర్మాణం దానికి తుది దశలో అమరుస్తున్న స్టోన్ డిజైన్ వర్కు తదితర పనుల పురోగతిని పరిశీలించారు. సెక్రటేరియట్ ప్రధాన ద్వారం అత్యంత విశాలంగా నిర్మించిన తీరును, భోపాల్ నుంచి ప్రత్యేకంగా వుడ్ కార్వింగ్ చేసి తెప్పించి అమర్చిన ద్వారాన్ని పరిశీలించిన సీఎం సంతృప్తిని వ్యక్తం చేశారు.

కొత్త సచివాలయానికి సీఎం కేసీఆర్.. ఫినిషింగ్ పనుల పరిశీలన.. ఫొటో గ్యాలరీ ఆహ్లాదకరణ వాతావరణాన్ని చూసి సీఎం ఆనందం..

అనంతరం సీఎం చాంబర్ వుండే ఆరో అంతస్తుకు కేసీఆర్ చేరుకున్నారు. సీఎం చాబంర్ లో ఏర్పాటు చేసిన టేబుల్స్, కుర్చీలు తదితర ఫర్నీచర్‌ను సీఎం పరిశీలించారు. గత పర్యటన సందర్భంగా కేసీఆర్ చేసిన సూచనల మేరకు వాల్ క్లాడింగ్, డెకరేషన్ తదితర తుదిమెరుగులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెల్లని రంగుతో కూడిన గోల్డ్ కలర్ పట్టీలతో తీర్చిదిద్దిన గోడలు, గోడల రంగుతో సరిపోయే విధంగా వేసిన మార్బుల్ ఫ్లోరింగ్, విశాలమైన కారిడార్లు, అంతే అందంగా తీర్చిదిద్దిన చాంబర్ల ద్వారాల పనితీరును పరిశీలించి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని, అధికారులను, వర్క్ ఏజెన్సీ అధికారులను సీఎం అభినందించారు. నిర్మాణం పూర్తయిన తరువాత అక్కడ చోటు చేసుకున్న గాలి వెలుతురుతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని గమనించి సీఎం ఆనందం వ్యక్తం చేశారు.

### అన్ని చాంబర్లను పరిశీలించిన కేసీఆర్

సీఎం చాంబర్‌లోని సమావేశ మందిరాన్ని కేసీఆర్ పరిశీలించారు. సీఎంవో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన చాంబర్లను, అందులో అమరుస్తున్న ఫర్నీచర్‌ను తిలకించారు. ఏర్పాట్లన్నీ సిబ్బంది పనికి అనుకూలంగా వుండే విధంగా వున్నాయా లేవా అని ఆరా తీశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చాంబర్‌ను, వారి సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన కార్యాలయాలను, కాన్ఫరెన్స్ హాల్‌ను, సందర్శకుల కోసం వేచివుండే గదులను అందులోని సౌకర్యాలను సీఎం పరిశీలించారు. సమావేశాలు సహా, డైనింగ్ తదితర అవసరాలకోసం మల్టిపుల్‌గా ఉపయోగించుకోవడానికి ఏర్పాటు చేసిన విశాలవంతమైన హాల్‌ను సీఎం పరిశీలించారు. నలుమూలలా కలియతిరిగిన సీఎం కేసీఆర్ సీఎం కార్యదర్శులు, ఇతర సిబ్బంది కార్యాలయాలను పరిశీలించారు. జీఏడి ప్రోటోకాల్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన చాంబర్లను పరిశీలించారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ హాల్, ప్రజాప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన వెయిటింగ్ లాంజ్, వీఐపీల వెయిటింగ్ లాంజ్‌లను సీఎం పరిశీలించారు.

### ఒకే చోట మంత్రుల శాఖల కార్యాలయాలు..

మంత్రులకు కేటాయించిన శాఖలు అన్నీ ఒక దగ్గర వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఆ మంత్రికి చెందిన అన్ని శాఖల సిబ్బంది ఒకే చోట వుంటే బాగుంటదని సీఎం అన్నారు. ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్యకు అనుకూలంగా కార్యాల యాలుండాలని కేసీఆర్ అధికారులకు సూచించారు.

### పార్కింగ్‌తో పాటు విశాలమైన రోడ్లను పరిశీలించిన సీఎం

అనంతరం గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్న సీఎం, దక్షిణ భాగం గుండా నడుచుకుంటూ అక్కడ నిర్మాణంలో వున్న పార్కింగ్ తదితర పనులను కేసీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, వర్క్ ఏజెన్సీలకు, ఇంజనీర్లకు సీఎం కొన్ని సూచనలు చేశారు. అనంతరం సచివాలయం ప్రహారికి అంతర్గతంగా వున్న, బయట చుట్టూ నిర్మాణం చేస్తున్న రోడ్లను, పరిసరాలను పరిశీలించారు. సచివాలయం ముందు నుంచి, దక్షిణం నుంచి ఉత్తరం వైపు ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్ళే మార్గాన్ని పరిశీలించారు. ఫ్లై ఓవర్ నుంచి, సచివాలయం ముందు నుంచి నెక్లెస్ రోడ్డు దిశగా సాధారణ ప్రజలు ప్రయాణించేందుకు విశాలంగా నిర్మితమౌతున్న రోడ్లను సీఎం పరిశీలించారు. సెక్రటేరియట్ లోపలకు వెళ్ళే ప్రధాన మార్గాన్ని సీఎం కేసీఆర్ పరిశీలించారు. అనంతరం సెక్రటేరియట్ చుట్టూ తిరిగి పనుల పురోగతిని సీఎం పరిశీలించారు. తాను అనుకున్నట్టుగానే సచివాలయ నిర్మాణం పనులు పూర్తికావచ్చినందుకు కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు.

సీఎం కేసీఆర్ వెంట మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు భవనాలు శాఖ అధికారులు శ్రీనివాస్ రాజు, గణపతి రెడ్డి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తదితరులున్నారు.

## 11న పెద్ద అంబర్పేటలోని సత్యం టెక్నో స్కూల్లో వార్షికోత్సవ సంబరాలు

హైదరాబాద్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఈనెల 11వ తేదీన పెద్ద అంబర్పేటలో ని సత్యం టెక్నో స్కూల్లో 12వ వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నా మని పాఠశాల చైర్మన్ గుజ్జ సత్యం ప్రిన్సిపల్ అరవింద్ బాబులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటలకు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమై తుందని వివరించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ ఎల్ రమణలు హాజరవుతారని అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పలు పాఠశాలల యాజమాన్యం పాల్గొంటుందని స్పష్టం చేశారు విద్యార్థుల తల్లి దండ్రుల తో పాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు : సీఎం కేసీఆర్




హైదరాబాద్, మార్చి 10:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టతనిచ్చారు.

రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయని తెలిపారు.

తెలంగాణ భవన్‌లో జరుగుతున్న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పలు అంశాలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

ఎన్నికలు డిసెంబర్‌లో ఉంటాయని, ఆ లోపు ఎన్నికలకు ప్లాన్ చేసుకోవాలని కేసీఆర్ సూచించారు. నాయకులంతా నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశించారు.

నియోజకవర్గాల్లో వీలైతే పాదయాత్రలు చేయాలని చెప్పారు.

వీలైనన్ని ఎక్కువగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

## మహిళలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు: డీజీపీ

హైదరాబాద్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్వద్ద రాత్రి సమయంలో మహిళలకు సురక్షితమైన రవాణాను(ఆటో లేదా క్యాబ్) ఏర్పాటు చేయాలని కోరుతూ హర్షిత అనే ఓ నెటిజన్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేశారు. ప్రజా రవాణా వ్యవస్థమెట్రోసర్వీసులు అందుబాటులో లేని సమయంలో(రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు) పోలీసులు లేదా ఏదైనా గవర్నమెంట్ అథారిటీ ద్వారా ఆటో, క్యాబ్‌లకు ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ ట్వీట్‌ను ఆమె కేటీఆర్‌కు ట్యాగ్ చేశారు.ఈ ట్వీట్‌పై కేటీఆర్ తక్షణమే స్పందించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ డీజీపీకి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మీ విలువైన సూచనను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని, మీరు సూచన చేసినందుకు ధన్యవాదాలు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.కేటీఆర్ ట్వీట్‌పై డీజీపీ కూడా క్షణాల్లోనే స్పందించారు. తప్పకుండా మహిళలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీజీపీ పేర్కొన్నారు. కార్యాచరణ అమలు కోసం అన్ని మార్గాలను అన్వేషిస్తామని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. దీంతో కేటీఆర్ అంజనీ కుమార్‌కు థ్యాంక్స్ చెప్పారు.

## 'ఖేలో ఇండియా దస్ కా దమ్' ను న్యూఢిల్లీలోని జే ఎల్ ఎన్ స్టేడియంలో ప్రారంభించిన అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, మార్చి 10:ఈరోజు న్యూఢిల్లీలోని జే ఎల్ ఎన్ స్టేడియంలో ఘనంగా జరిగిన వేడుకలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ఖేలో ఇండియా దస్ కా దమ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2023 వేడుకల్లో భాగంగా నిర్వహించబడిన ఈ టోర్నమెంట్ ఈరోజు దేశంలోని 50కి పైగా నగరాల్లో ఏకకాలంలో ప్రారంభమైంది.

దేశవ్యాప్తంగా కొన్ని నెలలుగా జరుగుతున్న బహుళ ఖేలో ఇండియా మహిళల లీగ్‌ల విజయ పరంపర కొనసాగుతూ, దస్ కా దమ్ చొరవ దేశవ్యాప్తంగా వేలాది మంది మహిళల ప్రతిభ నైపుణ్యాలను మరింత బహిర్గతం చేస్తుంది. మార్చి 10 నుండి 31 వరకు మొత్తం 10 క్రీడలలో భారతదేశంలోని 26 రాష్ట్రాల్లోని 50 కంటే ఎక్కువ నగరాల్లో జరుగుతున్న టోర్నమెంట్‌లో దాదాపు 15000 మంది అథ్లెట్లు పాల్గొంటారు. ఈ కార్యక్రమం కోసం భారత ప్రభుత్వం మొత్తం రూ.1 కోటి మంజూరు చేసింది.

శుక్రవారం ఉదయం జరిగిన ఈవెంట్ యొక్క గ్రాండ్ లాంచ్‌లో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జనరల్ శ్రీ సందీప్ ప్రధాన్ అలాగే కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ మరియు ఎస్ ఎ ఐ నుండి ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

దాదాపు 2000 మంది మహిళా అథ్లెట్లు జే ఎల్ ఎన్ స్టేడియంలో జరిగిన ప్రారంభ వేడుకలలో పాల్గొన్నారు, ఇందులో ఖేలో ఇండియా దస్ కా దమ్ పాల్గొనేవారు మరియు క్యాంపర్లు ఉన్నారు.

"హై దమ్ టు బధావో కదమ్ అనేది ఖేలో ఇండియా దస్ కా దమ్ ఈవెంట్ యొక్క ట్యాగ్‌లైన్. ఇది క్రీడల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడానికి మేము తీసుకున్న మరో ప్రధాన అడుగు" అని శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు. "చాలా నెలల నుండి దేశవ్యాప్తంగా 14 క్రీడలలో మహిళల లీగ్‌లను నిర్వహించడానికి ఎస్ ఎ ఐ ప్రయత్నం 20,000 మంది బలమైన మహిళా అథ్లెట్లకు అవసరమైన ప్రతిభ నైపుణ్యాలను బహిర్గతం అయ్యేటట్లు సాధికారతను పొందడానికి అవకాశం కల్పించింది. ఈ లీగ్‌లు గొప్ప విజయాన్ని సాధించాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను, "అని కేంద్ర మంత్రి తెలిపారు.

మేరీ కోమ్ మరియు పివి సింధు వంటి అగ్రశ్రేణి అథ్లెట్ల ఉదాహరణలను ఉదహరిస్తూ, శ్రీ ఠాకూర్ ఇలా అన్నారు, "మేరీ కోమ్ నుండి లోవ్లినా వరకు నిఖత్ మరియు పివి సింధు నుండి సైనా నెహ్వాల్ వరకు, ఈ అమ్మాయిలు భారతదేశానికి మళ్లీ మళ్లీ కీర్తిని తీసుకురావడానికి తమ సర్వ శక్తులన్నింటినీ అందించారు. ఇప్పుడు ఇలాంటి టోర్నీల ద్వారా అలాంటి సూపర్‌స్టార్‌లు పుట్టుకొస్తారు. అత్యుత్తమ టోర్నమెంట్‌లు మరియు ప్లేఫీల్డ్‌లను అందించడానికి మేము ప్రతిదీ చేస్తున్నాము, ఇప్పుడు మహిళలందరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఖేలో ఇండియా దస్ కా దమ్ ఈవెంట్‌లో పాల్గొనే అతి పిన్న వయస్కులలో ఒకరైన ఢిల్లీకి చెందిన 8 ఏళ్ల ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ సాక్షితో కలిసి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈవెంట్‌ను జెండా ఊపి ప్రారంభించటం ప్రారంభ వేడుకలో ప్రధానమైన ముఖ్యాంశాలలో ఒకటి. ఖో-ఖో, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, వుషు, ఆర్చరీ, ఫెన్సింగ్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, హాకీ మరియు యోగాసనా మొదలైన క్రీడలు ప్రదర్శించబడే క్రీడల జాబితాలో ఉన్నాయి.

## అవినాశ్‌ను అరెస్ట్ చేయొద్దు.. హైకోర్టు

అమరావతి, మార్చి 10:సీనియర్ నేత వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినీశ్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఉపశమనం కలిగింది. తనను అరెస్ట్ చేయవద్దంటూ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు సోమవారం వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ఈ కేసులో అవినాశ్ రెడ్డి విచారణకు రేపు సీబీఐ ముందు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ విధంగా తీర్పునివ్వడం విశేషం.

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేవరకు సంపూర్ణ మద్దతు: సీపీఎం నేత సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ, మార్చి 10:మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు వామపక్ష పార్టీల మద్దతు ఉంటుందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (ాతిబిజీతీజీఎ జవఇష్ట్రబీతీఎ) అన్నారు. మహిళా రిజర్వేషన్ కోసం చేసే పోరాటంలో పాల్గొంటామని ప్రకటించారు. మహిళలకు భాగస్వామ్యం లేనంత వరకు సమాజం ముందుకు పోదని చెప్పారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు (చినీఎవని'బ ఖీవబవతీలజీబితినీని ఃతిశ్రీశ్రీ) అమలు చేయాలనే డిమాండ్‌తో భారత జాగృతి (ఃష్ట్రజీతీజీబి ఏజీణతీబీబిష్ట్రతి) అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేస్తున్నారు. దీక్షకు హాజరైన సీపీఎం నేత సీతారాం ఏచూరి.. కవితకు (ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ) మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కవిత ఒక మంచి అడుగు వేశారని చెప్పారు.

ఎన్నో అడ్డంకుల తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది, కానీ లోక్‌సభ ఆమోదముద్ర వేయలేదని చెప్పారు. పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోదీ (ఖఓ ఓనీటతి) కూడా మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఆయన ప్రధానమంత్రి అయి తొమ్మిదేండ్లు పూర్తయినా ఇప్పటివరకు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలని పట్టుబడతామని చెప్పారు.

మహిళా బిల్లు చారిత్రక అవసరం: ఎమ్మెల్సీ కవిత

జంతర్‌మంతర్‌లో మొదలైన పోరాటం దేశమంతా వ్యాపించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత (ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ) అన్నారు. మహిళా బిల్లు (చినీఎవని'బ ఖీవబవతీలజీబితినీని ఃతిశ్రీశ్రీ) ఓ చారిత్రక అవసరమని, దానిని సాధించి తీరాలని చెప్పారు. బీజేపీ బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతిస్తాయన్నారు. భారత సంస్కృతిలో మహిళకు పెద్దపీట వేశారన్నారు. అమ్మానాన్న అంటారు.. అందులో అమ్మ శబ్దమే ముందు ఉంటుంది. రాజకీయాల్లోనూ మహిళకు సముచిత స్థానం దక్కాలని స్పష్టంచేశారు. దీక్షకు మద్దతు తెలుపుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నదని, 1996లో నాటి ప్రధాని దేవేగౌడ హయాంలో బిల్లు పెట్టినా ఇంకా చట్టం కాలేదని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉందని చెప్పారు. అందువల్ల బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతు ఇస్తాయన్నారు. మహిళాబిల్లు ఓ చారిత్రక అవసరమని, సాధించి తీరాలని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ సాధించే వరకూ విశ్రమించేది లేదని వెల్లడించారు. దేశంలోని మహిళలందరిని కలుపుకొని పోరాడుతామన్నారు. ధరణిలో సగం, ఆకాశంలో సగం అనే తెలుగు నానుడి ఉన్నది. అందుకే అవకాశాల్లోనూ సగం కావాలని కోరుతున్నామని చెప్పారు. దీక్షకు మద్దతు తెలుపుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ ఆడిన దెల్లంచు నాటక -
పాడిన దెల్లంచు ను గొప్ప పాటగ - తనదౌ
ఆడును బీదల కొసగెను
వాడోదర పాలకుడు "శివాజీ గైక్వాడ్"!

(మార్చి 11 బరోడారాజు శివాజీ గైక్వాడ్ జననం..)

-రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# వైవిధ్యాల అవగాహనతోనే సమైక్యత సాధ్యం

## (11 మార్చి 'వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్' సందర్భంగా)

ప్రపంచ ముస్లిమ్ సమాజంలో నిగూఢంగా దాగి ఉన్న సంస్కృతి, వారసత్వాలను విశ్వవ్యాప్త ఇస్లామ్ మతస్తులకు సంపూర్ణ అవగాహన కల్పించాలనే క్రమంలో భాగంగా ప్రముఖ అమెరికన్ రచయిత–నిర్మాత జావేద్ మహమ్మద్ ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రతి ఏటా 11 మార్చి రోజున 'ప్రపంచ ముస్లిమ్ సంస్కృతి, శాంతి, చర్చ మరియు ఫిలిమ్ దినం' జరుపుకోవడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. కళలతో విషయ అవగాహన సులభంగా జరుగుతుందని తలచి, ముస్లిమ్ మత సంస్కృతుల పట్ల ప్రపంచ ప్రజలకు తెలియపరచడానికి ఫిలిమ్ మాధ్యమం అధిక ప్రభావాన్ని చూపడంలో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతిభావంతమైన ముస్లిమ్ ఫిలిమ్ నిర్మాతలు, దర్శకులను ప్రోత్సహిస్తూ, సినిమాల ద్వారా మత సంస్కృతులను ఇతరులు ఆకలింపు చేసుకొనుటతో శాంతి నెలకొంటుందని ప్రతిపాదించారు. ఇస్లామిక్ కళల్లో చేతి వ్రాత (కాలీగ్రఫీ)కు అధిక ఆదరణ ఉంది. కాలీగ్రఫీ మాధ్యమంగా ఖురాన్ బోధనలు, అరాబిక్ సామెతలను ప్రదర్శిస్తారు. ఇలాంటి అందమైన ఆకర్షణీయమైన ఇస్లామిక్ కళాబోధనల పట్ల ముస్లిమ్‌లే కాకుండా ఇతర మతస్తులు కూడా మక్కువ చూపుతారు. ఇస్లామ్‌లోని మత వైవిధ్యాలను, విలక్షణతలను తెరపై చూపడంలో ఆస్కార్ అవార్డుల విజేతలైన అస్గర్ ఫర్హాదీ ('ఏ సెపరేషన్' సినిమా), మహెర్షాలా అలీ (అరబ్ ఇన్ అమెరికా) లాంటి అనేక సినీ నిర్మాతలు ముందుకు రావాలని ముస్లిమ్ సమాజం కోరుకుంటున్నది.

### వైవిధ్యానికి ఆచార వ్యవహారాలు:

భౌగోళికంగా ఇస్లామ్ మతంలో ఈస్టర్న్ ఏసియా, మిడిల్ ఈస్టర్న్, అమెరికన్ ప్రాంతాల ముస్లిమ్‌ల సంస్కృతి, ఆచార వ్యవహారాలలో కొంత సారూప్యత ఉన్నప్పటికీ, కొన్ని స్పష్టమైన తేడాలు కూడా ఉన్నాయని గమనించారు. మత విశ్వాసాలు, పెద్దల్ని గౌరవించడం, శాంతి భావనల స్థాపన లాంటి ఆచారాలు అంతటా కనిపిస్తాయి. ప్రపంచ ముస్లిమ్‌ల మధ్య నెలకొన్న వ్యత్యాసాలను చెరిపి, సంభాషణలతో సమైక్యతను సాధించి వారందరిని ఏకతాటి పైకి తేవడానికి 11 మార్చి వేదిక పని చేస్తుంది. ఇండోనేషియా, పాకిస్థాన్, చైనా, రష్యా, అమెరికా, యూరప్ ప్రాంతాలకు చెందిన పలు ముస్లిమ్ వర్గాలను ఏకం చేయటానికి కళలు, చలన చిత్ర మాధ్యమాలను తీసుకోవడం సముచితమని నమ్ముతున్నారు. ముస్లిమ్‌ల వస్త్రధారణ, ఆహార అలవాట్లు, వివాహ పద్ధతులు, ఇతర ఆచారాల మధ్య వ్యత్యాసాలను అవగాహన పరుచుకోవడం, ఐక్యత సాధించడం జరగాలి. ఇస్లామ్ మతంలోని ముఖ్యమైన ఐదు విశ్వాసాలైన రోజు ఐదుసార్లు ప్రార్థనలు, 'అల్లాహ్'ను ఏకైక దేవుడిగా పూజించడం, ఆదాయంలో కొంత భాగం దానం చేయడం, మక్కా సందర్శన, రంజాన్ ఉపవాసాలు పాటించడం లాంటివి అన్ని వర్గాల ముస్లిమ్‌లకు వర్తిస్తాయి.

### ఐక్యతకు అవసరం అవగాహన:

'ముస్లిమ్' అంటే 'దేవుడికి సమర్పణ (సబ్‌మిషన్ టు గాడ్)' అని, 'ఇస్లామ్' అంటే 'లొంగిపోవడం (సరెండర్)' అని అర్థం చేసుకోవాలి. ప్రపంచ మతాల్లో 2వ అతి పెద్ద మతంగా ఇస్లామ్‌కు పేరుంది. ప్రవక్త (ప్రోఫెట్), గాడ్ మధ్య జరిగిన సంభాషణగా 'ఖురాన్'ను గుర్తిస్తారు. షియా, సున్నీ వర్గాలుగా ఇస్లామ్ మతస్తులు విడిపోయి ఉన్నారు. 11 మార్చి రోజున నిర్వహించే ప్రపంచ సంస్కృతి, శాంతి, సంభాషణ, ఫిలిమ్ దినోత్సవంలో విద్యాసంస్థలు, పౌర సమాజ కేంద్రాలు, ప్రార్థనామందిరాల్లో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఫలితంగా ముస్లిమ్‌లు ఐక్యత సాధించడం, ఇతర మతస్తుల్లో పరమత సహనం పెరుగుతాయి. ప్రపంచమే కుగ్రామమైన వేళ శాంతియుత సహజీవనమే ప్రగతికి పునాది అని నమ్ముతూ, మతం కన్న మానవత్వం మిన్న అని ప్రచారం చేద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# పిఎం గతి శక్తి నేషనల్ మాస్టర్‌ప్లాన్‌పై నేడు కొచిలో సౌత్‌జోన్ రీజనల్ వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మార్చి 10:పి.ఎం. గతిశక్తి నేషనల్ మాస్టర్‌ప్లాన్‌పై 2023 మార్చి10, 11 తేదీలలో సౌత్‌జోన్ రీజనల్ వర్క్‌షాప్‌ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) నిర్వహించనుంది. కోచి లోని లీ మెరిడియన్ లో దీనిని నిర్వహించ నున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో వివిధ కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖలు , విభాగాల నుంచి సీనియర్ ప్రభుత్వ అధికారులు, పాల్గొంటారు. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, అండమాన్,నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్, దాద్రా నాగర్ హవేలి , డామన్ డయ్యూ ల ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. వర్క్‌షాప్ తొలిరోజు, మౌలికసదుపాయాలు, సామాజిక రంగ ప్రణాళిక, పిఎం గతిశక్తిని సమగ్ర స్థాయిలో చేపట్టడం , వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను చర్చిస్తారు. అలాగే యూనిఫైడ్ లాజిస్టిక్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారం (యులిప్) కు సంబంధించి ప్రజెంటేషన్ ఇస్తారు. ఇందులో వివిధ లాజిస్టిక్‌లకు సంబంధించి వివిధ కాంపొనెంట్‌లను ప్రదర్శిస్తారు.

రెండో రోజు వర్క్‌షాప్‌లో నేషనల్ లాజిస్టిక్‌న పాలసీ, సమగ్ర లాజిస్టిక్స్ కార్యాచరణ ప్రణాళిక లోని ముఖ్యాంశాలపై ప్రెజెంటేషన్ ఉంటుంది. దీనితోపాటు సుస్థిర నగరాలను తీర్చిదిద్దేందుకు స్టేట్ లాజిస్టిక్ విధానాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణకు సంబంధించిన అంశాలను చర్చిస్తారు. రెండోరోజు కార్యక్రమంలో అనుసంధానత, తీరప్రాజెక్టులపై అధ్యయనానికి కోచి పోర్టు సందర్శన కూడా ఉంటుంది.

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఐదు ప్రాంతీయ వర్క్‌షాప్‌లలో , కోచిలో నిర్వహించనున్న ప్రాంతీయ వర్క్‌షాప్ రెండవది. తొలి ప్రాంతీయ వర్క్‌షాప్ 2023 ఫిబ్రవరి 20న గోవాలో జరిగింది. వీటిని డిపిఐఐటి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తారు. పిఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపి)కి సంబంధించిన భాగస్వాములందరి మధ్య సమన్వయంతోపాటు దీనికి మరింత ఊపును తీసుకురావడం దీని ఉద్దేశం. ఈ ప్రాంతీయ వర్క్‌షాప్‌లు సమీకృత ప్రణాళిక, రాష్ట్రాల సాంకేతిక మద్దతు యూనిట్లకు సంబంధించిన వ్యవస్థాగత యంత్రాంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టిపెడతాయి. అలాగే పిఎం గతిశక్తి ఎన్ ఎం పి అమలులో ,దానిని చేపట్టడంలో ఉమ్మడి సవాళ్లను గుర్తించడం, జిల్లా స్థాయిలో పిఎం గతిశక్తి ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి రోడ్ మ్యాప్‌కు రూపకల్పన చేయడం వంటివి ప్రధానంగా దృష్టిపెట్టనున్న అంశాలు.

36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నీ పిఎం గతిశక్తి ఎన్.ఎం.పికి సంబంధించి సమీకృత ప్రణాళిక, ప్రాజెక్టు అమలుకు ఎంపవర్‌డ్ గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్ (ఇజిఒఎస్), నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్‌పిజి), టెక్నికల్ సపోర్ట్ యూనిట్ (టిఎస్‌యు) లను ఏర్పాటు చేశాయి.

# ఎదిగే పార్టీలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కక్ష సాదింపు

**–ఆర్జేడి తెలంగాణ రాష్ట్ర అధక్షురాలు శోభ యాదవ్**

హైదరాబాద్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ గా మారి జాతీయంగా ఎదుగుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పై కక్ష సాదింపు ధోరణి తో నె ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యహరిస్తున్నారని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండే ఇడి,సిబిఐ తదితర సంస్థలతో ఎంఎల్సికవిత ను కేవలం సిఎం కేసిఆర్ కూతురని బయోబ్రాంతులకు గురిచేస్తుండడం కవితకు ఇడి నోటిసులు ఇవ్వడాన్ని రాజకీయ కక్ష సాదింపు గా రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడి) తెలంగాణ రాష్ట్ర అధక్షురాలు శోభ యాదవ్ తీవ్రంగా ఖండిచారు. సిఎం కేసిఆర్ కవితకు ఆర్జేడి అండగా ఉంటుందని ఆమె చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితిని లూటి చేసిన గుజరాత్ వ్యాపార ముఠా లకు దోచిపెట్టి బ్యాంకులను ముంచిన బడా బద్మషలను కాపాడుతూ కవితను బెదిరింపులకు గురిచేయడం కేవలం రాజకీయంగా ఎదుర్కోలేకనే అన్నారు. మోడికి దమ్ముంటే విజయ మాల్య, ఆధాని, అంబాని లను అరస్టు చేయాలని శోభ డిమాండ్ చేశారు. కార్పొరేటు సంస్థల నుండి విరాళాలు పోగు చేసి అధికారాన్ని ఉపయోగించి బ్యాంకు లను దివాలదిసి దేశ ఆర్థిక స్థితిని చిన్నాబిన్నం చేశారని ఆరోపించారు. మోడి సిఎం కేసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కక్షింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఫాం హజ్ కేసులో ఆబాసు పాలైన మోడి కక్ష సాదింపు చర్యకు పాల్పడుతున్నారని విమర్శించారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ల కై డిల్లీలో ధర్నా నిర్వహించడం ఆహావానించ పరిణమమే,కాని మహిళా బిల్లులో :అలకు సబ్ కోట ఉంటానే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని ఆదిశగా కవిత ముందుకు వెళ్లాలని శోభ యాదవ్ సూచించారు.

# 19 ఏండ్ల తర్వాత టాటా సన్స్ నుంచి ఐపీవోకు మరో సంస్థ.. ఇవీ డిటైల్స్!




న్యూఢిల్లీ, మార్చి 10: టాటా సన్స్ అనుబంధ టాటా టెక్నాలజీస్ త్వరలో దేశీయ స్టాక్‌మార్కెట్‌లో లిస్టెడ్ కంపెనీ కానున్నది. ఈ మేరకు టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టాటా టెక్నాలజీస్ సంస్థ.. ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ కు వెళ్లనున్నట్లు తెలిపింది. ఈ మేరకు స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ఐపీవో కోసం ప్రాథమిక పత్రాలను అందజేసింది. టాటా టెక్నాలజీస్‌లో ప్రధాన వాటాదారులుగా ఉన్న టాటా మోటార్స్‌తోపాటు మరో రెండు సంస్థలు 23.6 శాతం వాటా విక్రయానికి సిద్ధమైనట్లు సమాచారం. గతంలో 2004లో ఐటీ జెయింట్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)ను ఐపీవో ద్వారా స్టాక్ మార్కెట్‌లో లిస్టెడ్ కంపెనీగా మార్చింది టాటా సన్స్.. తాజాగా 19 ఏండ్ల తర్వాత మరో సంస్థ.. టాటా టెక్నాలజీస్‌ను ఐపీవోకు తెస్తున్నది.టాటా టెక్నాలజీస్ ఐపీవో అసాంతం ఆఫర్ ఫర్ సేల్ కింద జరుగనున్నది. టాటా మోటార్స్ 8,11,33,706, ఆల్ఫా టీసీ హోల్డింగ్స్ 97,16,853, టాటా క్యాపిటల్ గ్రోత్ ఫండ్ 48,58,425 షేర్లను విక్రయించనున్నాయి. కానీ ఈ ఐపీవో ద్వారా టాటా టెక్నాలజీస్ సమీకరించనున్న నిధుల వివరాలు వెల్లడి కాలేదు. కానీ ఇటీవల నిర్వహించిన టాటా టెక్ షేర్ల బై బ్యాక్ ప్రకారం సంస్థ విలువ రూ.16,080 కోట్లుగా నిర్ధారించారు. అయితే, తాజా ఐపీవో ద్వారా రూ.3,800 కోట్ల నిధులను సమీకరించొచ్చునని తెలుస్తున్నది. ఈ ఐపీవోకు జేఎం ఫైనాన్సియల్ లిమిటెడ్, బీఓఎఫ్ఏ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా.. లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి.ఇంజినీరింగ్, డిజిటల్ సేవల సంస్థ.. టాటా టెక్నాలజీస్. ఇందులో ప్రస్తుతం 11వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. టాటా మోటార్స్, జాగ్వార్ లాండ్ రోవర్‌లతోపాటు టాటాసన్స్ అనుబంధ సంస్థలకు ఈ సంస్థ సేవలందిస్తున్నది.

# బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ 'గోల్డెన్ సిటీ గేట్ టూరిజం అవార్డ్స్ 2023'లో స్వర్ణ, రజత పురస్కారాలు గెలుచుకున్న భారత్



న్యూఢిల్లీ, మార్చి 10:బెర్లిన్ ఐటీబీ 2023లో, 'టీవీ/సినిమా కమర్షియల్స్ ఇంటర్నేషనల్ అండ్ కంట్రీ ఇంటర్నేషనల్' విభాగంలో అంతర్జాతీయ 'గోల్డెన్ సిటీ గేట్ టూరిజం అవార్డ్స్ 2023'లో భారత పర్యాటక మంత్రిత్వ శాఖ పసిడి, వెండి స్టార్‌లు గెలుచుకుంది.

2023 మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు బెర్లిన్ ఐటీబీలో ఈ కార్యక్రమం జరిగింది. భారత పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీ అరవింద్ సింగ్ మార్చి 08న ఈ పురస్కారాలను స్వీకరించారు.

పర్యాటకం, ఆతిథ్య రంగాలకు సంబంధించిన వివిధ విభాగాల్లో గోల్డెన్ సిటీ గేట్ టూరిజం మల్టీమీడియా అవార్డులను ఏటా ఇస్తారు. దేశాలు, నగరాలు, ప్రాంతాలు, హోటళ్ల మధ్య సృజనాత్మక మల్టీమీడియా అంతర్జాతీయ పోటీ కోసం 'గోల్డెన్ సిటీ గేట్' పురస్కారం ప్రదానం చేస్తారు. చలనచిత్ర, పర్యాటక నిపుణులతో కూడిన అంతర్జాతీయ న్యాయనిర్ణేతల బృందం ఈ పురస్కారాలను నిర్ణయిస్తుంది. ప్రపంచంలోని ప్రముఖ పర్యాటక వాణిజ్య ప్రదర్శన ఐటీబీ బెర్లిన్‌లో వార్షిక పురస్కారాల ప్రదాన వేడుక జరుగుతుంది.

పురస్కారాలు దక్కిన ప్రచార చలనచిత్రాలు/టెలివిజన్ వాణిజ్య ప్రకటనలను భారతదేశ పునరుద్ధరణపై కోవిడ్ తర్వాతి అంతర్జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రిత్వ శాఖ రూపొందించింది. మహమ్మారి తర్వాత మన దేశానికి వస్తున్న విదేశీ పర్యాటకులను స్వాగతించడం కోసం పర్యాటక మంత్రిత్వ శాఖ భారత బ్రాండ్ చిత్రాలను వాటిని రూపొందించింది. ప్రచారం, మార్కెటింగ్ ప్రయోజనాల కోసం భారత బ్రాండ్ చిత్రాలను దేశీయ, అంతర్జాతీయ ప్రయాణ పరిశ్రమలో విస్తృతంగా వ్యాప్తి చేశారు.

మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ విభాగాల ద్వారా కూడా ఈ చిత్రాలను విస్తృతంగా ప్రచారం చేశారు. అవి ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ దక్కించుకున్నాయి. వాణిజ్య ప్రకటనలను ఆంగ్లంలో నిర్మించారు, 9 అంతర్జాతీయ భాషలు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, రష్యన్, చైనీస్, జపనీస్, కొరియన్, అరబిక్ నేపథ్య గళాలతో ప్రచారం చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూ సర్వే : మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేష్



కరీంనగర్, మార్చి 10: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో భూ సర్వే పూర్తి చేస్తామని మాజీ కేంద్రమంత్రి, ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 80 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 విధాలుగా భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ధరణి సమస్యలన్నీ 100 రోజుల్లో పరిష్కరిస్తామని, రెండేళ్లలో భూ సర్వే పూర్తి చేసి ఒక పట్టా ఒక రికార్డు ఏర్పాటు చేస్తామన్నారు. భూమికోసం ప్రస్తుతం 125 చట్టాలు 3000 జీవోలు ఉన్నాయని, వాటన్నింటినీ రద్దు చేసి ఒక్కటే చట్టం తీసుకువస్తామన్నారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్లో భూ సేకరణ చట్టం ప్రవేశపెట్టిందన్నారు. దీని ప్రకారం భూ యజమానుల అనుమతి లేకుండా ప్రభుత్వం భూ సేకరణ చేయకూడదని స్పష్టంగా తెలియజేశామన్నారు 2015లో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం చట్టాన్ని మార్చి భూ యజమానుల అనుమతి లేకుండా ప్రాజెక్టుల కోసం భూములను తీసుకున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భూ యజమాని అనుమతి లేకుండా భూసేకరణ జరగకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలు రైతులకు క్రాఫ్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ తో పాటు ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ పథకాలన్నీ కౌలు రైతులకు అందేలా చూస్తామన్నారు.

# టొరంటోలో పీడీఏసీ-2023లో భారత దినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ, మార్చి 10:టొరంటోలో జరిగిన పీడీఏసీ-2023 సదస్సులో భారత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్‌తో పాటు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, టొరంటోలో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు మరియు సీఎల్ఐ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భావితరపు పెట్టుబడిదారులు, మైనింగ్ నిపుణులు మరియు ఖనిజ అన్వేషకులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత అధికారులు భారతదేశంలోని మైనింగ్ అవకాశాలపై ఒక ప్రదర్శనను ఇచ్చారు, అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు. గనుల శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ కూడా ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులతో పరస్పరం సంభాషించారు. చిన్నపాటి హోలీ వేడుకలు మరియు భారత ప్రభుత్వంచే అంతర్జాతీయ మిల్లెట్ల సంవత్సరంలో భాగంగా భారతదేశం నుండి తీసుకువచ్చిన స్వీట్లు మరియు మిల్లెట్ వస్తువుల పంపిణీతో ఈ కార్యక్రమం ముగిసింది.

# టీఎస్ పీఈసెట్ -2023 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ మార్చ్ 10(ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : టీఎస్ పీఈసెట్ ? 2023 షెడ్యూల్ విడుదలైంది. బీపీఎడ్‌డీపీఎడ్‌కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ పీఈసెట్నోటిఫికేషన్ ఈ నెల 13న విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలిచైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ వీసీ, టీఎస్ పీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్ మల్లేశ్, మహాత్మాగాంధీ, పాలమూరు యూనివర్సిటీల వీసీలు గోపాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రాథోడ్ కలిసి విడుదల చేశారు.

అర్హులైన అభ్యర్థులు ఈ నెల 15 నుంచి మే 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలకు రూ. 500, మిగతా కేటగిరిల వారికి రూ. 900గా ఫీజు నిర్ణయించారు. ఆలస్యం రుసుం రూ. 500తో మే 15 వరకు, రూ. 2000తో మే 20 వరకు, ఆలస్య రుసుం రూ. 5 వేలతో మే 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 26 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. జూన్ 1 నుంచి 10వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నారు. జూన్ మూడో వారంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. తదితర వివరాల కోసం లిలిలి.జూవఇవబి.బిబఇష్త్రవ.జీఇ.తిని అనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.

# కర్ణాటక, తమిళనాడులో పర్యాటక-ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్న సాగరమాల కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 10:దేశ సామాజిక–ఆర్థిక ఉ వాతావరణ హిత నియంత్రణలను బలోపేతం చేయడానికి సాగరమాల కార్యక్రమం ద్వారా, కేంద్ర ఓడరేవులు, నౌకారవాణా, జలమార్గాల మంత్రిత్వ శాఖ అనేక సంస్కరణలు, చర్యలు తీసుకొచ్చింది. సాంప్రదాయ స్థిర జెట్టీలతో పోలిస్తే అనేక ఎక్కువ ప్రయోజనాలను అందించే తేలియాడే జెట్టీల వంటి వినూత్న ఆవిష్కరణను ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం మంత్రిత్వ శాఖ చేపట్టిన ముఖ్య కార్యక్రమాల్లో ఒకటి. ఈ తేలియాడే జెట్టీలు పర్యావరణ అనుకూలమైనది, ఎక్కువ కాలం మన్నుతాయి. వీటిని ముందే నిర్మించి తర్వాత నీటిపై ఏర్పాటు చేసుకోవచ్చు.

సాగరమాల కార్యక్రమం కింద, మంత్రిత్వ శాఖ మరో 4 ప్రాజెక్టులకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దీంతో, కర్ణాటకలో తేలియాడే జెట్టీ ప్రాజెక్టుల సంఖ్య 11కు చేరుకుంది. ఈ ప్రాజెక్టులు ప్రధానంగా గురుపుర నది, నేత్రావతి నదిపై ఏర్పాటు చేశారు, పర్యాటక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. తన్నీర్ బావి చర్చి, బంగ్రా కులూరు, కులూరు వంతెన, జప్పిన మొగరు ఔఊ వంతెన ప్రాంతాల్లో ఇతర ప్రాజెక్టులు ఉన్నాయి.

తమిళనాడులోనూ 4 తేలియాడే జెట్టీ ప్రాజెక్టులకు మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. భారతదేశ ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రదేశం రామేశ్వరంలోని అగ్ని తీర్థం, విల్లూంది తీర్థం వద్ద ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటికి అదనంగా, కడలూర్, కన్యాకుమారి వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల్లోని ప్రాజెక్టులు పర్యాటకులకు ఉపయోగపడతాయి.

పర్యాటకులకు సురక్షితమైన, ఇబ్బందులు లేని రవాణాను అందించడంలో ఈ ప్రాజెక్టులు సాయపడతాయి. తీర ప్రాంత ప్రజల అభివృద్ధికి దోహదపడతాయి.

కేంద్ర ఓడరేవులు, నౌకారవాణా, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. 'అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు అవసరమైన బలమైన అనుసంధాన్ని అందించడం కోసం మన గౌరవనీయ ప్రధానమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కర్ణాటక, తమిళనాడులోని తీర ప్రాంతాల సామాజిక–ఆర్థిక అభివృద్ధికి పెద్ద ప్రోత్సాహంగా ఈ జెట్టీల ఏర్పాటు నిలుస్తుంది, స్థానిక జనాభాకు మరిన్ని ఉపాధి అవకాశాలను తీసుకొస్తుంది. జల సంబంధిత పర్యాటకం, ప్రాంతీయ వాణిజ్యానికి కొత్త మార్గాలను సృష్టిస్తుంది'.

# డాక్ యార్డ్ ఉద్యోగులకు సంపూర్ణ సహకారం.. విజయ సాయిరెడ్డి

అమరావతి, మార్చి 10:నావెల్ డాక్ యార్డ్ ఉద్యోగులకు సంపూర్ణ సహకారం అందిస్తామని రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయ సాయిరెడ్డి అన్నారు.

శుక్రవారం సీతమ్మదారలోని ఆయన నివాసంలో విజయ సాయిరెడ్డిని నేవల్ డాక్ యార్డ్ కేటిబి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు బత్తుల చిరంజీవిలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా సింహాద్రి నాధుడు జ్ఞాపికను విజయ సాయిరెడ్డికి శ్రీనుబాబు బహుకరించారు. అనంతరం నావెల్ డాక్ యార్డ్ కేటిబి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన భవనం ప్రారంభం, ఉద్యోగుల సమస్యలకు సంబంధించి పలు అంశాలపై వీరు విజయ సాయిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో సహకరిస్తుందని సాయి రెడ్డి హామీ ఇచ్చారు.

# ఐటీ/ఐటీఈఎస్ హబ్ గా ఉన్న భారతదేశం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో తదుపరి తరం సాంకేతిక ఉత్పత్తులు

న్యూఢిల్లీ, మార్చి 10:కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో భారతదేశ ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా అభివృద్ధి సాధిస్తూ ప్రగతి పథంలో నడుస్తున్నదని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, ఎలక్ట్రానిక్స్,ఐటీ శాఖ సహాయ ఎంత్రీ శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. బెంగళూరులో నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన డీప్ టెక్ సదస్సులో ఈరోజు శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ఎలక్ట్రానిక్స్ రంగంలో కేవలం డిజైన్ కు మాత్రమే కాకుండా ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి సాధించిందన్నారు.

'2014 వరకు ఐటీ రంగం కేవలం డిజిటల్ ఆర్థిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం అయ్యింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఐటీ వినియోగాన్ని కేవలం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే పరిమితం చేయకుండా ఇంటర్నెట్ కన్స్యూమర్ టెక్, ఏఐ, డేటా ప్లస్ ఎకానమీ, ఆటోమొబైల్, అంతరిక్ష రంగాలకు విస్తరించింది. అన్ని రంగాలు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ అభివృద్ధి చెందుతున్నాయి. డీప్ టెక్ , ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్ లాంటి రంగాల్లో భారతదేశం ఒక డిజైన్ కేంద్రంగా కాకుండా తదుపరి తరం సాంకేతిక ఉత్పత్తులు, పరికరాల తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందింది. భారతదేశం సాధించిన ప్రగతి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, అంకుర సంస్థల అభివృద్ధికి సహకరిస్తాయి.' అని శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపిన శ్రీ చంద్రశేఖర్ దీనికోసం కేంద్ర బడ్జెట్ లో 8,000 కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. ' అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన శిక్షణ పొందిన మానవ వనరులు సిద్ధం చేసే విధంగా కార్యక్రమం అమలు జరుగుతుంది. కేవలం కర్ణాటక రాష్ట్రంలో 18 నుంచి 20 లక్షల మంది పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రానున్న మూడు సంవత్సరాల కాలంలో బ్లూ కాలర్, సాంకేతిక ఉద్యోగాలు చేపట్టడానికి అవసరమైన శిక్షణ పొందుతారు' అని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కేవలం కొన్ని ప్రాంతాలకు పరిమిత కాదని మంత్రి స్పష్టం చేశారు. ' ఆవిష్కరణలు, సామర్థ్యం ఇకపై అభివృద్ధి చెందిన గురుగ్రామ్, బెంగళూరు లాంటి ప్రాంతాలకు పరిమితం కాదు. చిన్న నగరాలతో సహా మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయి' అని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. టెక్నాలజీ హబ్ గా కర్ణాటక అభివృద్ధి సాధిస్తుందని మంత్రి అన్నారు. కర్ణాటక అభివృద్ధి సాధించడానికి బెంగుళూరుకు సమీపంలో ఏర్పాటు కానున్న ఆపిల్-ఫాక్స్ కాన్ ప్లాంట్ సహకరిస్తుందన్నారు. ఈ ప్లాంట్ కోసం ఇటీవల 300 ఎకరాల భూమి కేటాయించామన్నారు.

అంతకుముందు ఆరోగ్య సంరక్షణ రంగంలో సాధించిన ఆవిష్కరణలను అంకుర సంస్థలు ప్రదర్శించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తమకు పూర్తి సహకారం అందుతున్నదని సంస్థల ప్రతినిధులు మంత్రికి తెలిపారు. డీప్ టెక్నాలజీ అభివృద్ధి కోసం బెంగళూరు తో సహా కర్ణాటక ఇతర ప్రాంతాల్లో నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

సాఫ్ట్ వేర్ -యాస్- ఎ-సర్వీస్ సొల్యూషన్స్ కి చెందిన కళావతి, గ్లోబల్ ఫౌండ్రీస్ భారత ఉపాధ్యక్షుడు శ్రీ జితేంద్ర చడ్డా తదితరులు పాల్గొన్నారు. సెమీ కండక్టర్ రంగం అభివృద్ధి కోసం భారతదేశం అమలు చేస్తున్న కార్యక్రమాలను శ్రీ చడ్డా ప్రశంసించారు. ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి సాధించాలని ఆయన అంకుర సంస్థలకు సూచించారు.

భారతదేశంలో ఆధునిక ఆరోగ్య సంరక్షణ, పరీక్ష సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఇటీవల కేంద్ర ఎలక్ట్రానిక్స్,ఐటీ మంత్రిత్వ శాఖ సిమెన్స్ హెల్తినీర్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇచ్చిన మాట తప్పిన బీజేపీ

న్యూఢిల్లీ, మార్చి 10:మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేసేందుకు అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ (ంంఖ ఓఖ రాజీనితీజీఎ బతినిణష్ట) అన్నారు. అయినా మోదీ (ఖఓ ఓనీటతి) ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ (ఃఏఖ) ఇచ్చిన మాట తప్పిందని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ తో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేస్తున్నారు. దీక్షకు హాజరై ఎమ్మెల్సీ కవిత పోరాటానికి ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పోరాటం ఇవాళ్టిది కాదని, దశాబ్దాలుగా ఈ నినాదాలు వినీవినీ చెవులు చిల్లులు పడుతున్నాయని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీలు తప్పు మీదంటే మీదని అనుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.

బీజేపీ ప్రభుత్వం ఒకే వ్యక్తి కోసం పనిచేస్తున్నదని.. అతనే అదానీ అని సంజయ్ సింగ్ ఆరోపించారు. ఆకాశం నుంచి పాతాళం వరకు అన్నీ అదానీ పేరుమీదే రాసిస్తున్నారని విమర్శించారు. అదేమని అడిగితే ఈడీలను, సీబీఐలను ప్రయోగిస్తున్నారని చెప్పారు. ఈడీలు, సీబీఐలు తమను ఏం చేయలేవని స్పష్టం చేశారు. తామెవరికీ భయపడే రకం కాదని వెల్లడించారు. దేశంలో రైతులు దుఖ పడుతున్నారని, మహిళలకు రక్షణ లేదని విమర్శించారు. దేశంలోని పేదలకు సాయం చేయడానికి మోదీకి చేతులు రావని చెప్పారు. బీజేపీ కండువా కప్పుకుంటే చాలు తప్పులన్నీ మాఫీ అయిపోతాయని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో ఉన్నవాళ్లంతా సత్యహరిశ్చంద్రులా అని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ నాటకాలు ఇప్పటికైనా బంద్ పెట్టాలని హితవు పలికారు.

# ట్యాంక్ బండ్ పై 150 అడుగుల జ్యోతిబాపూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలి

**-దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలలు స్థాపించిన దంపతులు జ్యోతిబాపూలే దంపతులన్నారు**

**-బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్**

రాజేంద్రనగర్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాజేంద్రనగర్ ప్రభుత్వ



జూనియర్ కళాశాల వద్ద సావిత్రి బాయి పూలే126వ వర్ధంతి వేడుకలు దానంగా జరిగాయి. సావిత్రిబాయి చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూవిద్య ద్వారానే ఈ సమాజం యొక్క రూపురేఖలు మార్చగలము అని 150 ఏళ్ల కిందనే గ్రహించిన దంపతులు అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ కొనియాడారు. స్త్రీలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితం చేసిన ఆ రోజులలో.. స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు రావాలని ముఖ్యంగా అక్షరాస్యత నేర్పాలని దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలలు స్థాపించిన దంపతులు జ్యోతిబాపూలే దంపతులన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పై 150 అడుగుల జ్యోతిబాపూలే విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రఘు గౌడ్, సత్యనారాయణ ముదిరాజ్, కృష్ణమాచారి, పచ్చ శ్రీనివాస్, మంత్రి చంద్రశేఖర్, వేముల రమేష్, కొమర గణేష్, మంగళరం శ్రీనివాస్, రఘు ముదిరాజ్, సుబ్బారావు, వీర్లపల్లి నవీన్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# అశేష భక్తజనం మధ్య నేత్రపర్వంగా ఆది దంపతుల కల్యాణం

రాజన్న సిరిసిల్ల, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): అలవైకుంఠం ఇలకు దిగివచ్చినట్లుగా.. పెద్దసంఖ్యలో తరలివచ్చిన అశేష భక్తజనం.. శివ పార్వతుల శివనామస్మరణ, వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శుక్రవారం ఆది దంపతుల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. రాజన్న ఆలయ అద్దాల మండపంలో అలంకరించిన పెళ్లి వేదికపై శివపార్వతులు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో దర్శన మిచ్చారు. తీర్థరాజ పూజతో ఈ కల్యాణ తంతు ప్రారంభమైంది.

ఆలయ అర్చకులు ధ్వజారోహణం, వృషభేశ్వరుడికి కల్యాణం జరిపించిన అనంతరం శూలానికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం 11:40 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేశ్‌శర్మ ,ఈశ్వరగారి సురేశ్, ఉపప్రధానాచార్యులు చంద్రగిరి శరత్, నమిలకొండ రాజేశ్వరశర్మ, గోపన్నగారి గణేశ్, ఒజ్జల ఆదిత్య, ఆస్థాన వేదపండితులు, అర్చకబృందం వివాహ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆలయం తరఫున ఈవో కృష్ణప్రసాద్ దంపతులు, వేములవాడ మున్సిపల్ తరఫున చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు ఆదిదంపతులకు పట్టువస్త్రాలు సమర్పించారు. గోపన్నగారి వసంత్-సరిత దంపతులు కన్యాదాతగా వ్యవహరించారు. సుమారు 50 వేల మందికిపైగా భక్తులు శివపార్వతులు తరలివచ్చి ఆదిదంపతుల కల్యాణాన్ని కనులారా వీక్షించి తరించారు. కల్యాణం జరుగుతున్నంత సేపు శివపార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ వారి భక్తిని చాటుకున్నారు. పరస్పరం జిలుకర బెల్లాన్ని ఉంచుకుని దేవుడికి సమర్పితులయ్యారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అష్టావధాని తిగుళ్ళ శ్రీహరిశర్మ వ్యవహరించారు.

# సిఐఎస్ఎఫ్ సిబ్బందికి వారి స్థాపన దినం నాడు శుభాకాంక్షలను తెలియజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 10:సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) యొక్క స్థాపన దినం నాడు సిఐఎస్ఎఫ్ సిబ్బంది కి మరియు వారి కుటుంబాల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు.

“ఏఅమోఈఊఖితీబ సిబ్బంది అందరి కి వారి స్థాపన దినం సందర్భం లో శుభాకాంక్షలు. మన భద్రత వ్యవస్థ లో సిఐఎస్ఎఫ్ కు ఒక కీలకమైనటువంటి పాత్ర ఉన్నది. వారు ముఖ్యమైనటువంటి మరియు వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు సహా ప్రముఖ స్థానాల లో ఇరవై నాలుగు గంటలూ సురక్ష ను అందిస్తూ వస్తున్నారు. ఈ దళం తన కఠోర శ్రమ మరియు వృత్తినైపుణ్యం ప్రధానంగా ఉన్నటువంటి దృష్టికోణాని కి గాను పేరు తెచ్చుకొన్నది.” అని పేర్కొన్నారు.

# చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలి : మంత్రి సత్యవతి రాథోడ్

వరంగల్, మార్చి 10:మహిళలు అభివృద్ధిలో, పరిపాలనలో భాగస్వామ్యం కావాలని, మహిళలను వంటిల్లు దాటకుండా చూడాలనే భావన సరైంది కాదని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలనే డిమాండ్‌తో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేస్తున్న దీక్షలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన మహిళ తన హక్కుల కోసం ఇంకా పోరాడటం శోచనీయమన్నారు.మంత్రి మహిళా బిల్లుకు మద్దతు ప్రకటించిన బీజేపీకి అవకాశం ఇచ్చి ఎనిమిదేండ్లు దాటిపోయిందని మండిపడ్డారు. ఇంకా బిల్లు మాత్రం లోక్‌సభ ముందుకు రాలేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ కళ్లు తెరవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని రకాలుగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వం బంజారాలకు స్వర్ణయుగమని చెప్పారు.

# 11న కవిత విచారణ.. ఊహించని ట్విస్ట్ ఇచ్చిన పిళ్లై

న్యూ ఢిల్లీ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. రేపు ఎమ్మెల్సీ కవిత విచారణ జరగాల్సి ఉంది. అయితే నేడు అరుణ్ రామచంద్ర పిళ్లై ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఇప్పటికే అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్ట్ అయ్యారు. ఆయన నేడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో దరఖాస్తు చేశారు. పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు.. ఈడీకి నోటీసులు పంపించింది.రేపు రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగానే కవితను విచారించేందుకు ఈడీ సిద్ధమవుతోంది. నిజానికి 9వ తేదీనే ఆమెను విచారించాల్సి ఉంది. అయితే ఆమె ముందుగానే ఖరారైన షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నానని.. 11న విచారణకు హాజరవుతానని ఈడీకి తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు అరుణ్ రామచంద్ర పిళ్లై ట్విస్ట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పిళ్లై తన వాంగ్మూలంలో తను కవిత బినామీనని చెప్పారు. అలాగే ఆమె చెప్పినందునే తన ఖాతాలోకి రూ.32 కోట్లు వచ్చాయని ఈడీకి తెలిపారు. అలాగే ఒక కోటి రూపాయలు సైతం ఆయన సొంత అకౌంట్‌లో పడ్డాయని తెలిపారు.

# తమిళనాడులోని మధురైలో రెండు రోజుల 'మిల్లెట్ ఫెయిర్ కమ్ ఎగ్జిబిషన్'

న్యూఢిల్లీ, మార్చి 10:భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2023 మార్చి 6 నుండి 7 వరకు తమిళనాడులోని మధురైలో రెండు రోజుల 'మిల్లెట్ ఫెయిర్ కమ్ ఎగ్జిబిషన్' నిర్వహించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, తమిళనాడు ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్, అగ్రి బిజినెస్ శాఖ సహకారంతో చిరుధాన్యాల మహోత్సవ్ సిరీస్ లో భాగంగా ఈ ప్రదర్శన నిర్వహించారు.

పెరల్ మిల్లెట్ (సజ్జ),సోర్గమ్ (జొన్న), ఫింగర్ మిల్లెట్ (రాగి), చిన్న చిరుధాన్యాలు (ఫాక్స్ టైల్ మిల్లెట్, బార్న్ యార్డ్ మిల్లెట్, కోడో మిల్లెట్, ప్రోసో మిల్లెట్) , లిటిల్ మిల్లెట్ తో సహా వివిధ రకాల చిరుధాన్యాల ఉత్పత్తికి తమిళనాడు ప్రసిద్ధి చెందింది. మదురై జిల్లా పెరల్ మిల్లెట్ (సజ్జ), సోర్గమ్ (జొన్న), ఫింగర్ మిల్లెట్ (రాగులు) , చిన్న చిరుధాన్యాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది. 2019-20 సంవత్సరంలో జిల్లాలో 3,548 టన్నుల పెరల్ మిల్లెట్ (సజ్జ), 22,405 టన్నుల జొన్న (జొన్న), 69 టన్నుల ఫింగర్ మిల్లెట్ (రాగులు), 130 టన్నుల చిరుధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి.

2019-20 సంవత్సరంలో జిల్లాలో 3,548 టన్నుల పెరల్ మిల్లెట్ (సజ్జ), 22,405 టన్నుల జొన్న (జొన్న), 69 టన్నుల ఫింగర్ మిల్లెట్ (రాగులు), 130 టన్నుల చిరుధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజన్ (పీఎంఎఫ్ఎంఇ) పథకం కింద మొదటి కామన్ ఇంక్యుబేషన్ సెంటర్ ను తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం మదురై లోని కృషి విజ్ఞాన కేంద్రంలో తమిళనాడు ప్రభుత్వ వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి శ్రీ పి.మూర్తి,, తమిళనాడు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) మంత్రి టి.ఎం. అంబరసన్ , తమిళనాడు ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి ఎం.ఆర్.కె. పన్నీర్ సెల్వం ప్రారంభించారు.

పప్పులప్రాసెసింగ్, ఫ్రూట్ అండ్ వెజిటబుల్ ప్రాసెసింగ్ కోసం ఈ కామన్ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు.

ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తి తో పాటు, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో వినూత్న వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీల కోసం తమ ఆలోచనలను సమర్పించాలని ఆహ్వానిస్తూ అగ్రి హ్యాకథాన్ ను నిర్వహించారు. ఈ చొరవకు 400కు పైగా దరఖాస్తులతో సానుకూల స్పందన లభించింది. ఎంపికైన దరఖాస్తుదారులకు బూట్ క్యాంప్ శిక్షణ ఇచ్చారు, వీరిలో నలుగురు దరఖాస్తుదారులను ఫండింగ్ గ్రాంట్, మెంటర్షిప్ హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ కోసం షార్ట్ లిస్ట్ చేశారు. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలు చిరుధాన్యాల ప్రాసెసింగ్ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహించేందుకు 17 మిల్లెట్ ఆధారిత బ్రాండ్లను అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం చిరుధాన్యాలపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శనలో వివిధ చిరుధాన్యాల ఆధారిత, విలువ ఆధారిత ఉత్పత్తులు, వినూత్న చిరుధాన్యాల ఆధారిత వంటకాలను ప్రదర్శించే 150కి పైగా స్టాల్స్ ను ప్రముఖులు సందర్శించారు.

బయ్యర్ సెల్లర్ మీట్ సందర్భంగా నిర్వహించిన బి 2 బి మరియు బి 2 సి ఇంటరాక్షన్ ల ద్వారా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ కు ప్రముఖ పరిశ్రమ సంస్థలతో సంభాషించడానికి ఒక వేదికను అందించడం ఈ రెండు రోజుల ప్రదర్శన లక్ష్యం. మార్కెటింగ్, ఈ-కామర్స్, ఆన్లైన్, ఆఫ్లైన్ రిటైల్ కోసం క్వాలిటీ పారామీటర్లు మొదలైన వాటిపై లోతైన అవగాహన పొందడానికి పాల్గొనేవారు సంస్థలతో సంభాషించారు.

చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వివిధ చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు, 19 స్వయం సహాయక బృందాలు తయారు చేసిన 45 చిరుధాన్యాల ఆధారిత వంటకాలను ప్రదర్శించే లైవ్ కిచెన్, చిరుధాన్యాల రెసిపీ ప్రదర్శన, వంట పోటీ, అగ్రి హ్యాకథాన్, చిరుధాన్యాల ప్రాసెసింగ్ పై సమాచార సెషన్లు, కొనుగోలుదారుల - విక్రేతల సమావేశం, పరిశ్రమ నిపుణులు ,సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, ఆహార ప్రాసెసింగ్ లో నిమగ్నమైన ఎఫ్ పిఒల మధ్య ఇంటరాక్టివ్ సెషన్ లు నిర్వహించారు.

పులియట్టం, పొయిక్కల్ కుతిరై అట్టం, కరకట్టం, కుమ్మి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు ఈ కార్యక్రమాన్ని సుసంపన్నం చేసి, పాల్గొనేవారికి తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేశాయి. సూక్ష్మ ఆహార శుద్ధి సంస్థలు, స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఉత్పత్తిదారుల సహకార సంఘాలు సహా 6000 మందికి పైగా పాల్గొన్న చిరుధాన్యాల మహోత్సవ్ కు విశేష స్పందన లభించింది.

మిల్లెట్ మహోత్సవ్ తో పాటు, ఉత్పత్తిదారులు, ఆహార ప్రాసెసర్లు, పరికరాల తయారీదారులు, లాజిస్టిక్స్ ప్లేయర్లు, కోల్డ్ చైన్ ప్లేయర్లు, టెక్నాలజీ ప్రొవైడర్లు, విద్యావేత్తలు, స్టార్టప్ అండ్ ఇన్నోవేటర్లు, ఫుడ్ రిటైలర్లు, ఫుడ్ రిటైలర్లు మొదలైన భాగస్వాములు అందరికీ ఒక ప్రత్యేక వేదికను అందించడానికి మంత్రిత్వ శాఖ 2023 నవంబర్ 3 నుండి 5 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో మెగా ఫుడ్ ఈవెంట్ వరల్డ్ ఫుడ్ ఇండియా 2023 ను నిర్వహిస్తోంది. ప్రపంచ ఆహార రంగంలో భారత్ ను దృఢంగా నిలిపేందుకు ప్రముఖ ప్రపంచ, దేశీయ ఆహార కంపెనీలకు చెందిన ప్రముఖులు, గ్లోబల్ ఇన్వెస్టర్లు, బిజినెస్ లీడర్ల సమ్మేళనంగా ఈ కార్యక్రమం జరగనుంది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ చిరుధాన్యాల పోషక ప్రయోజనాలు, విలువ జోడింపు, వినియోగం , ఎగుమతి సామర్థ్యంపై అవగాహన కల్పించే లక్ష్యంతో దేశంలోని 20 రాష్ట్రాలు , 30 జిల్లాల్లో చిరుధాన్యాల మహోత్సవ్ ను నిర్వహిస్తోంది. మధ్యప్రదేశ్, బీహార్, తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, అసోం, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిశా, పంజాబ్, కేరళ, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, హర్యానా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలు ఈ ఈవెంట్లకు ఆతిథ్యమిస్తున్నాయి.

130 కి పైగా దేశాలలో పండించబడుతున్న చిరుధాన్యాలు ఆసియా , ఆఫ్రికా అంతటా అర బిలియన్ కంటే ఎక్కువ మందికి సాంప్రదాయ ఆహారంగా పరిగణించబడుతున్నాయి.

జీవనోపాధిని సృష్టించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ,ప్రపంచవ్యాప్తంగా ఆహార ,పోషక భద్రతను నిర్ధారించడానికి చిరుధాన్యాలు చాలా ముఖ్యమైనవి. ప్రపంచ ఉత్పత్తిలో 41 శాతం వాటాతో భారత్ ప్రపంచంలో చిరుధాన్యాల ఉత్పత్తిదారుల్లో అగ్రగామిగా ఉంది. అనేక ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్ డి జి) అనుగుణంగా ఉన్న చిరుధాన్యాల అపారమైన సామర్థ్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం (జిఒఐ) చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇచ్చింది. గౌరవ ప్రధాన మంత్రి నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం (ఐవోఎం) 2023 ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్ జిఎ) ఆమోదించింది. ఐఓఎంను జరుపుకోవడంలో భారత ప్రభుత్వం ముందంజలో ఉండటానికి ఈ ప్రకటన ఎంతగానో దోహదపడింది.

ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పిఎమ్ఎఫ్ఎమ్ఇ) పథకం అనేది అసంఘటిత విభాగంలో వ్యక్తిగత సూక్ష్మ సంస్థల పోటీతత్వాన్ని పెంచడానికి ఇంకా ఈ రంగం క్రమబద్ధీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో “ఆత్మనిర్భర్ భారత్ అభియాన్” లో భాగంగా 2020 జూన్ 29 న ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఒఎఫ్ పి ఐ) ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకం.

ఈ పథకం దేశంలో మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థల అప్ గ్రేడేషన్ కోసం ఆర్థిక, సాంకేతిక , వ్యాపార మద్దతును అందిస్తుంది. ఆయా రాష్ట్రాల రాష్ట్ర నోడల్ ఏజెన్సీల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం అమలు కోసం అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు నోడల్ ఏజెన్సీలను నియమించాయి. వ్యక్తిగత సంస్థలకు క్రెడిట్ లింక్డ్ సబ్సిడీల దరఖాస్తులను జిల్లా స్థాయిలో, గ్రూపుల దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలో/ ఎంఓఎఫ్ పిఐ ఆమోదిస్తారు. పీఎంఎఫ్ఎంఇ పథకం ఎంఐఎస్ పోర్టల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అప్ గ్రేడేషన్ కోసం , క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ కోసం వ్యక్తిగత దరఖాస్తులను స్వీకరిస్తోంది. పర్యవేక్షణ, అనుమతుల కోసం, రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలలో రాష్ట్ర , జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. పీఎంఎఫ్ ఎం ఇ పథకం కింద మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు గరిష్ఠంగా రూ.10 లక్షల సబ్సిడీతో 35 శాతం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ, సాధారణ మౌలిక సదుపాయాలకు గరిష్ఠంగా రూ.3 కోట్ల సబ్సిడీ ఇస్తారు.

# రైతును కంట తడి పెట్టిస్తున్న ఉల్లి

హైదరాబాద్ మార్చి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నిన్నమొన్నటి వరకు చుక్కల్లో ఉన్న ఉల్లి ధర పంట చేతికి వచ్చే సమయంలో పడిపోయింది. పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితులు నెలకొన్నాయి. ఉల్లి సాగుతో లాభాలు సాధించవచ్చని అప్పులు చేసి పంటను సాగు చేస్తే పంట చేతికందాక ధరలు పడిపోవడంతో రైతులు కంటతడి పెడుతున్నారు. ప్రస్తుత దరలకు విక్రయిస్తే పెట్టుబడులు కూడా తిరిగిరావని వాపోతున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నారాయణఖేడ్ ప్రాంతం ఉల్లి సాగుకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నల్లరేగడి భూములు ఉండడంతో నాణ్యమైన ఉల్లి పండుతుంది. ఇక్కడ పండిన పంటకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, రాజమండ్రి మార్కెట్లలోను మంచి డిమాండ్ ఉంటుంది.

ఖర్చు అధికం

ఈసారి ఉల్లి సాగుకు పెట్టుబడి భారీగా పెరిగింది. ఒక ఎకరాలో ఉల్లిని సాగు చేసేందుకు విత్తనాలకే రూ.15 వేలు ఖర్చు చేశారు. ఎకరాకు మూడు కిలోలు విత్తనం అవసమవుతుంది. కిలో విత్తనం రూ. 5వేల చొప్పున మహారాష్ట్ర నుంచి రైతులు దిగుమతి చేసుకున్నారు. ఎకరా దుక్కిదున్ని నాట్లు వేయడానికి ఎకరాకు రూ.15 వేలు ఖర్చు చేశారు. రెండు సార్లు కలుపు తీసేందుకు రూ.10 వేలు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు రూ.10 వేలు, పంటను తీయడానికి రూ.15 వేలు చేశారు. పంటను హైదరాబాద్ లేదా ఇతర రాష్ట్రాల మార్కెట్లకు తరలించడానికి ఎకరాకు రూ. 5వేలకు పైగా ఖర్చవుతుంది. ఈ లెక్కన ఎకరా విస్తీర్ణంలో ఉల్లి సాగు చేసేందుకు రైతుకు రూ. 70 వేల వరకు ఖర్చు అయ్యింది.

## పెరిగిన సాగు విస్తీర్ణం

గతంలో కంటే ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో ఉల్లి సాగు చేశారు. గత సంవత్సరం ఖేడ్ డివిజన్‌లో దాదాపు 1,200 ఎకరాల్లో ఉల్లిపంటను సాగు చేస్తే, ఈ సంవత్సరం 1,400 ఎకరాల్లో సాగు చేశారు. జనవరి నెలలో నాణ్యమైన ఉల్లిగడ్డ క్వింటాలుకు హోల్‌సేల్‌లో రూ.2వేల నుంచి రూ. 2,500ల వరకు ధర పలికింది. ఆ తరువాత నుంచి ధర తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.500 కూడా పలకడం లేదు.



## ఆరుగాలం కష్టం వృథా

ఎకరాలో విస్తీర్ణంలో ఉల్లి దిగుబడి 70-100 క్వింటాళ్ల వరకు వచ్చింది. సాధారణ పరిస్థితుల్లో ఎకరాకు రూ. 2 లక్షల వరకు ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం ఉన్న ధరలకు ఎకరాకు రూ. 40వేల నుంచి రూ. 50వేల వరకు మాత్రమే వస్తున్నది. దీంతో పెట్టుబడులు కూడా తిరిగిరావడం లేదు. ఎకరాకు రూ. 20వేలకు పైగా నష్టం వస్తున్నది. పంట పండించడానికి రైతులు ఆరు నెలలు చేసిన కష్టం వృథాగా పోతున్నది. నెలన్నర క్రితం వరకు ధరలు లాభసాటిగానే ఉన్నాయని, తాము పండించిన పంటను విక్రయించడానికి తీసుకెళ్లే క్రమంలోనే ధర పడిపోయిందని రైతులు వాపోతున్నారు. కుటుంబాలను ఎలా పోషించుకోవాలో.. సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. ధర పెరిగే వరకు నిల్వ ఉంచుకోవడానికి ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీలు, గోదాములు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర ఇప్పించాలని రైతులు కోరుతున్నారు

# చెరకు రైతులకు చెల్లించాల్సిన ప్రతి పైసా చెల్లించాలి....! జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి,మార్చి 10 (నేటి నిజం ప్రతినిధి) జహీరాబాద్ ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిల మొత్తాలను ప్రతి పైసా చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ స్పష్టం చేశారు.



గురువారం కలెక్టర్ చాంబర్లో చెరుకు రైతుల కు చెల్లించాల్సిన బకాయిలు, చెల్లింపులు,కంపెనీ కార్మికుల సమస్యలు,తదితర అంశాలపై జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి కంపెనీ యాజమాన్యం, చెక్కర,కార్మిక శాఖల అధికారులు, కార్మిక సంఘం ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరుకు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని రైతులకు ఏలాంటి నష్టం జరగరాదన్నారు.

చెక్కర అమ్మిన వెంటనే వచ్చిన డబ్బు మొత్తాన్ని రైతులకు చెల్లించాలని కంపెనీ యాజమాన్యంకు ఆదేశించారు.

కంపెనీకి రైతులు ఇచ్చిన చెరకు ఎంత,ఇప్పటివరకు చెక్కర ఉత్పత్తి ఎంత ,స్టాక్ ఎంత ఉంది,రైతులకు చెల్లించాల్సినది ఎంత ఆయా వివరాలు మొత్తం అందుబాటులో ఉండాలని చెక్కెర శాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా స్టాక్ వెరిఫికేషన్ జరగాలని, ఫిజికల్ గా చెక్కర బ్యాగులను పరిశీలించాలని సూచించారు. స్టాక్ డైవర్ట్ కాకుండా చూడాలని, పూర్తిస్థాయిలో పర్యవేక్షించి రైతులకు చెల్లించాల్సిన బకాయలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు చక్కెర అమ్మకుండా అడ్డుపడరాదని, కార్మికులకు ఏ సమస్యలు ఉన్నా లేబర్ శాఖ డిప్యూటీ కమిషనర్ కు తెలియజేయాలన్నారు. అప్పటికి పరిష్కారం కానట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కార్మిక సంఘం ప్రతినిధులకు సూచించారు.

ఫ్యాక్టరీ ఉద్యోగుల పిఎఫ్ కు సంబంధించి చట్టబద్ధ రక్షణ ఉందని తెలిపారు.

మరణించిన ముగ్గురు కార్మికులకు సంబంధించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, కార్మికుల ఇన్సూరెన్స్ కు సంబంధించిన ప్రీమియం చెల్లింపులు సకాలంలో కట్టాలని కంపెనీయాజమాన్యానికి సూచించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ముందు చెల్లింపులు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

కంపెనీ యాజమాన్యం, ఉద్యోగులు సమన్వయ సహకారాలతో కంపెనీ మనుగడ కొనసాగేలా పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, చక్కెర శాఖ సహాయ కమిషనర్ రాజశేఖర్, డీఎస్పీ,

సి ఐ, కార్మిక సంఘం ప్రతినిధులు రాములు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెప్పినట్టు వింటేనే మనకు పనులవుతాయి

**-షాపింగ్ పేరుతో బయటకు రా.. నీ భర్తకు చెప్పకుండా వచ్చేయ్**

**-బంగారం కొంటాడు.. పిల్లల ఫీజులు కడతాడు..**

**-ఎమ్మెల్యే చెప్పినట్లు వింటేనే పనులవుతాయ్ ఎఆూ.ంఎ**

**-ఎస్సీ సర్పంచ్‌కు బీఆర్ఎస్ మహిళా నేత వల..**

వరంగల్ మార్చి 10 : "నీకసలు లోకం పోకడ తెలియదు. రాజకీయాలు అంటే ఏంటో తెలియవు. ఎమ్మెల్యే చెప్పినట్టు వింటేనే మనకు పనులవుతాయి. లేదంటే నీకు నరకం కనిపిస్తుంది. నేను చెప్పినట్టు విను. ఎమ్మెల్యేకు నీ మీద చాలా ఇంట్రస్ట్ ఉంది. ఒక్కసారి వచ్చి కలువు. అది కూడా భర్త లేకుండా ఒంటరిగా రావాలి. ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకో".. ఇదీ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు ఓ మహిళా సర్పంచ్‌కు విసిరిన వలపువల! మండలంలోని జానకీపురం మహిళా సర్పంచ్ కురసపల్లి నవ్యను ఆ నాయకురాలు అన్ని రకాలుగా ప్రలోభపెట్టింది. కానీ, నవ్య లొంగలేదు. అంతే.. ఆమె చెప్పిందే నిజమైందని, ప్రలోభాలకు లొంగకపోవడంతో తనకు అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయని నవ్య వాపోయారు. తనను సర్పంచ్‌గా ఎన్నుకున్న ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నానంటూ మీడియాతో తన గోడు చెప్పుకొన్నారు.

**ఆడవాళ్లు ఎంజాయ్ చేయాలంటారు**

'అసలు నువ్వు అమాయకురాలివే కాదు. పిచ్చిదానివి అనిపిస్తోంది' అంటూ ఆ మహిళా నాయకురాలు ముగ్గులోకి దింపడానికి ప్రయత్నించేదని నవ్య వాపోయారు. 'ఒక సర్పంచ్‌గా ఖరీదైన చీరలు, మెడలో బంగారంతో హంగామా చేయాలి. నీ పిల్లలను కూడా పెద్ద కార్పొరేట్ స్కూల్లో చేర్పించొచ్చు. ఫీజులు ఎంతైనా ఎమ్మెల్యే చూసుకుంటాడులే. ఆయన మహిళల గురించి ఎంత బాగా ఆలోచిస్తాడో తెలుసా? ప్రజాప్రతినిధులుగా మహిళలకు అవకాశం వస్తే భర్తలు ఎంజాయ్ చేస్తున్నారని, వాస్తవానికి మహిళలే ఎంజాయ్ చేయాలని అంటాడు. తాను ఎంత అవకాశం ఇచ్చినా ఎందుకు ఉపయోగించుకోవడం లేదని చాలా బాధపడతాడు తెలుసా..? నేను చెప్పినట్టువిను. నీ బతుకు ఒక్కసారిగా మారిపోతుంది. నీ భర్తకు చెప్పకుండా షాపింగ్ పేరుతో బయటకు రా. ఆ తర్వాత ఎక్కడ కలవాలో నేను చెబుతా' అని ఆ నాయకురాలు ఒత్తిడి చేసిందని నవ్య తెలిపారు. 'అక్కా.. ఇవన్నీ నాతో కాదు, వదిలెయ్. నువ్వు ఇప్పుడు మాట్లాడిన ప్రతి మాట నా భర్తకు చెబుతా. మమ్మల్ని నమ్మి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకోసం ఇంతకాలం రాజకీయాల్లో ఉన్నా. ఇదే పరిస్థితి కొనసాగితే ఒక్క క్షణంలో సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తా' అని చెప్పడంతో వెంటనే ఆమె ఫోన్ కట్ చేసిందని నవ్య తెలిపారు.

నిజానికి రాజకీయాలంటే తనకేమాత్రం ఇష్టం లేదని, తన భర్త ప్రవీణ్‌కు ఆసక్తి అని చెప్పారు. ఎస్సీ మహిళా రిజర్వేషన్ వల్ల సర్పంచ్‌గా అవకాశం వచ్చిందని, అదే తనకు శాపంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలంటే ఇంత ఛండాలంగా ఉంటాయా..? అని వెగటు పుడుతోందన్నారు. ఆ నాయకురాలు చెప్పినట్లు వినకపోవడంతో అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయని నవ్య చెప్పారు. గ్రామంలో పేరుకే తాను సర్పంచ్‌నని.. పెత్తనం అంతా ఒక దొర చేతిలోనే ఉంటుందని తెలిపారు. "మాకు తెలియకుండానే పార్టీ కార్యక్రమాలు జరుగుతాయి. మా ఊర్లో మా ఫొటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారు. మండల ప్రజాపరిషత్, రెవెన్యూ కార్యాలయాలకు వెళితే అధికారులు పట్టించుకోరు. చివరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సైతం నాకు ఆహ్వానం లేదు. ఆ అక్క ఏం చెప్పిందో ఏమో..? అప్పటి నుంచి అవమానాల పరంపర మొదలైంది. నాకే కాదు.. నియోజకవర్గంలో చాలామంది మహిళలకు ఇదే పరిస్థితి. వయసు లేదు, వరస లేదు, సమయం లేదు, సందర్భం లేదు. ఆడదైతే చాలు.. అన్న దుర్మార్గ స్థితి కొనసాగుతోంది'' అని నవ్య వాపోయారు.

"నేను దళిత మహిళను. కొద్దో గొప్పో చదువుకున్నదాన్ని. ఇంగ్లిష్, హిందీ భాషలను కూడా మాట్లాడగలను. నేనెందుకు భయపడాలి. ఇలాంటి చిల్లర వేషాలకు భయపడే దాన్ని కాదు. ఆ మహిళ నాతో మాట్లాడిన ప్రతి మాట నా భర్తకు చెప్పడంతో వెళ్లి ఆమెకు వార్నింగ్ ఇచ్చి వచ్చాడు. ఆ వెంటనే మాకు పెద్ద నాయకుల నుంచి ఎన్నో ఫోన్‌లు వచ్చాయి. మేము అవి పట్టించుకునే స్థితిలో లేం" అని నవ్య చెప్పారు. దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో పాలన అందిస్తున్న కేసీఆర్, కేటీఆర్‌లు ఇలాంటి వారిపై దృష్టి సారించాలని నవ్య కోరారు. ఇలాంటి వాళ్లవల్ల పార్టీకి చాలా నష్టం జరుగుతోందన్నారు. త్వరలో అన్ని ఆధారాలతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను కలుస్తామని నవ్య చెప్పారు. తమకు న్యాయం జరుగుతుందన్న ఆశ ఉందన్నారు.

**చిలిపి చేష్టలకు కేరాఫ్.. ఆ ఎమ్మెల్యే!**

ఆ ఎమ్మెల్యేకు మహిళలు కనిపిస్తే చాలు.. ఆగలేరన్న ప్రచారం ఉంది. ప్రచారమే కాదు.. అనేక సార్లు ఆయన చిలిపి చేష్టల ఆడియోలు నెట్టింట వైరల్ కూడా అయ్యాయి. ఆయన పుట్టినరోజు వేడుకల్లోనూ ఇలాంటి ఘటనే జరిగింది. ఆ వీడియో కూడా వైరలైంది. ఆయన పెద్ద పదవిలో ఉన్నప్పుడు సాయుధ బలగాల రక్షణ వలయంలో గంటల తరబడి 'ఓ ఇంట్లో' సేద తీరడంతో.. ఆ ఊరి వారంతా ఇబ్బంది పడ్డారు. చాటింగ్‌లకు కేరా?ఫగా చెప్పుకొనే ఈ ఎమ్మెల్యే.. చేసిన ఓ చాటింగ్ మిస్‌ఫైర్ అయి పదవి పోవడానికి కారణమైందన్న ప్రచారం ఉంది.

# పేదరికం లేని కుటుంబ స్థాపనే నా లక్ష్యం- చంద్రబాబు

అమరావతి, మార్చి 10:రాష్ట్రంలో పేదరికం లేని కుటుంబ స్థాపనే నా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు.సీబీఎన్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగులు, డాక్టర్లు, లాయర్లు, టీచర్లతో చంద్రబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసన మండలిలో ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే వారికే ఓటేయండని ఆయన కోరారు. ఒక్కో టీచర్ కు రూ.5 వేలు ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోందని, అవినీతి డబ్బుతో ఉపాధ్యాయ ఓట్లు కొనేందుకు సిద్ధమయ్యారన్నారు.

టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు పోటీలో లేకున్నా ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం హెచ్చరిస్తున్నానన్నారు. వైసీపీ అభ్యర్థులకు ఓటేస్తే, మీ జీవితాలకు మీరే ఉరితాళ్లు బిగించుకున్నట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికలయ్యాక మీ జీతాల్లో కోత పెట్టడంతో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలు లేకుండా చేస్తారని, రాష్ట్రంలో ప్రైవేటు టీచర్లనూ గౌరవించేలా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతే కాకుండా.. 'ఎందరో జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు నేడు గౌరవం లేకుండా పోయింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పతనమైపోయిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలిగే వ్యవస్థకు శ్రీకారం చుట్టి, తన సొంత కేసులు వాదించిన న్యాయవాదులకు ప్రభుత్వ కేసులు అప్పగించి వారికి జగన్ ప్రజల సొమ్ము దోచిపెడుతున్నారన్నారు. న్యాయ వ్యవస్థకి జగన్మోహన్ రెడ్డి వందల వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో పోటీపడిన ఆంధ్రప్రదేశ్ నేడు మనుగడ కోసం పోరాడాల్సి వస్తోందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం సమష్టిగా పోరాడాల్సిన అవసరం అందరిపైనా ఉందని చంద్రబాబు అన్నారు.

# ధరణి ఫైల్స్ వేగవంతంగా పరిష్కరించాలి..!

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.**



సంగారెడ్డి, మార్చి 10(నేటి నిజం ప్రతినిధి)ధరణిలో వివిధ మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులతో సమావేశం నిర్వహించి ధరణి ఫైల్స్ పరిష్కారం, భూ సేకరణ, భూ సమీకరణ పురోగతి, జీవో 59 ,తదితర అంశాలపై మండలం వారిగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవో 59 క్రింద లబ్ధిదారులు నిబంధనల మేరకు చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని, పూర్తి మొత్తాన్ని చెల్లించిన వెంటనే ఇంటి స్థల రిజిస్ట్రేషన్ చేయించి దస్తావేజులు అందించాలన్నారు.

జి ఓ 59 కింద 471మంది లబ్ధిదారులకు గాను 212 మంది పూర్తిగా చెల్లించారని, వారికి దస్తావేజులు అందించడం జరిగిందన్నారు. పాక్షికంగా చెల్లించిన వారందరూ పూర్తిగా చెల్లించి దస్తావేజులు పొందేలా చూడాలని సూచించారు.వివిధ అభివృద్ధి పనులకు గాను కావలసిన భూసేకరణను, భూ సమీకరణం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.గతంలో ఇండ్ల కోసం భూమి సేకరించి, కేటాయించకుండా ఉన్న భూ వివరాలను అందించాలని తహసీల్దారులకు ఆదేశించారు.

అనంతరం రెవిన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొని ఉద్యోగినులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో మార్పును గమనించాలి-సభాపతి పోచారం



నిజామాబాద్, మార్చి 10:కేసీఆర్ పాలన వచ్చిన తర్వాత జరిగిన మార్పును ప్రజలు గమనించాలని, తెలంగాణ రాష్ట్రం ఎలా మార్పు చెందిందనేది మన గమనించాలని సభాపతి ప్రజలకు వివరించారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని, రుద్రూర్, బాన్సువాడ, కోటగిరి మండలాల్లో శుక్రవారం సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేపట్టారు. రుద్రూరు మండలం సులేమాన్ నగర్ లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ న్నారు. నాయకులు పోచారం సురేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రాకముందు ప్రతి ఏడాది ఒక్కో శాసనసభ్యునికి రూ.50 లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులు వచ్చేవన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట రూ.3 కోట్లు, తరువాత రూ.5 కోట్లకు పెంచారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బాన్సువాడ నియోజకవర్గం మీద ప్రేమతో, అభిమానంతో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఒక్కో గ్రామంలో అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసిన నిధులు 2 నుండి 5 కోట్ల రూపాయలు అన్నారు. 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణం, మౌళిక వసతుల కోసం రూ. 1100 కోట్లు ఖర్చు చేశామన్నారు. 7000 ఇళ్ళు పూర్తయి, లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారన్నారు.

# 'ధరణి అదాలత్' పేరిట పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన కాంగ్రెస్

**-అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో.. ధరణి సమస్యలు పరిష్కారం**

**-ధరణి సమస్యలు పరిష్కరిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ**

**-పెద్దపల్లిలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ**

**-త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీ**

పెద్దపల్లి మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ధరణి పోర్టల్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ధరణితో ఇబ్బందులు పడుతున్న రైతులకు, ఇతర భూ యజమానులకు "కాంగ్రెస్ హామీ కార్డు'' పేరిట కార్డులు అందజేస్తోంది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ లో 'ధరణి అదాలత్' పేరిట పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి మండలంలో ఐదుగురు "భూరక్షక్ " లను నియమిస్తుంది. వీరికి ధరణి పోర్టల్, భూ సమస్యల మీద ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. ఈ భూరక్షకులు ప్రతి మండలంలోని అన్ని గ్రామాల్లో ధరణి అదాలత్ పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు, ఇతరుల పూర్తి వివరాలను సేకరిస్తోంది. అనంతరం ధరణి బాధితుల పూర్తి వివరాలతో కూడిన "కాంగ్రెస్ హామీ కార్డు" ను సదరు బాధితులకు అందజేస్తుంది. ధరణి పోర్టల్ ద్వారా ప్రతి గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా పరిష్కరిస్తామనే హామీతో ఈ కార్డు బాధితులకు అందచేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ హామీ కార్డును బాదితులు తమ మండలానికి చెందిన స్థానిక తాహసిల్దార్, మండల రెవిన్యూ అధికారికి చూపించటం ద్వారా ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. శుక్రవారం నాడు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో జరిగిన ధరణి అదాలత్ లో 31 మంది రైతులకు "కాంగ్రెస్ హామీ కార్డు"లను అందజేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్, సీనియర్ నేత కొప్పుల రాజు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల రాజయ్య మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నేతలు హాజరయ్యారు.

# హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ మరియు మిగులు విద్యుత్ పోర్టల్‌ని ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 10:పరిస్థితిని పర్యవేక్షించాలని సిఇఎ, గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లకు ఆదేశాలు జారీచేసిన శ్రీ సింగ్ హైదరాబాద్, మార్చి 10: కేంద్ర ప్రభుత్వం హై ప్రైస్ డే ఎహెడ్ మార్కెట్ , సర్ ప్లస్ పవర్ పోర్టల్ ని ప్రారంభించింది, విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న కాలంలో ఎక్కువ విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఖజుప్తఖ ని ప్రారంభించింది. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి శ్రీ ఆర్.కె.సింగ్ నిన్న ఆవిష్కరించారు. రాష్ట్రాలు, విద్యుత్ రంగాలకు చెందిన 200 మందిపోర్టల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ క్రిషన్ పాల్ గుర్జర్, విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అలోక్ కుమార్, సిఈఎ చైర్మన్ శ్రీ ఘనశ్యామ్ ప్రసాద్, ఐఈఎక్స్ సీఎండీ శ్రీ ఎస్.ఎన్. గోయెల్, ఈ కార్యక్రమంలో గ్రిడ్ ఇండియా సిఎండి శ్రీ ఎస్.ఆర్. నర్సింహన్‌తో పాటు పలువురు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గత ఏడాది కొన్ని రోజుల్లో విద్యుత్ ఎక్స్ఛేంజ్‌లో ధరలు రూ.20 వరకు పెరిగిన విషయాన్నివిద్యుత్ మంత్రిత్వ శాఖ గుర్తించింది. అనుచిత విధానాలకు పాల్పడి అక్రమ లాభాలు ఆర్జించకుండా చూడడానికి ఎక్స్ఛేంజ్‌లో రూ.12 ధర పరిమితిని కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ కు ఆదేశాలు జారీ చేసింది. డే ఎహెడ్ మార్కెట్, రియల్ టిమ్‌లో 01.04.2022, మిగిలిన రంగాల్లో 06.05.2022 నుంచి రూ.12 ధర పరిమితి అమల్లోకి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొనుగోలుదారులు చెల్లించే ధరను హేతుబద్ధం చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ ధరలు అధికంగా వల్ల గ్యాస్ ఉపయోగించి తయారు చేసిన విద్యుత్ ధర యూనిట్ కు రూ.12 కు మించి ఉంటుంది. ఈ సామర్థ్యాన్ని మార్కెట్లో విక్రయించడానికి వీలుండదు. ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందున దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థల్లో నిల్వ చేసిన పునరుత్పాదక ఇంధనాన్నివినియోగం లోకి తీసుకు రావడానికి అవకాశం కలగలేదు.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యుత్తుకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు, దీనిని దృష్టిలో ఉంచుకుని గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కేంద్రాలు, దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను షెడ్యూల్ చేయాల్సి ఉంటుంది.




# "మహిళల కు ఆర్థికం గా సాధికారిత నుకల్పించడం" అనే అంశం పై బడ్జెటు అనంతరం జరిగిన వెబినార్

న్యూఢిల్లీ, మార్చి 10:"మహిళల కు ఆర్థికం గా సాధికారిత ను కల్పించడం" అనే విషయం పై జరిగిన బడ్జెటు అనంతర కాల వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావవంతమైనటువంటి రీతి లో అమలు పరచడం కోసం ఆలోచనల ను మరియు సూచనల ను ఆహ్వానిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బడ్జెటు అనంతర కాల వెబినార్ లు పన్నెండింటి లో ఈ వెబినార్ పదకొండో వెబినార్.

యావత్తు ఈ సంవత్సరపు బడ్జెటు ను 2047 వ సంవత్సరాని కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యాన్ని సాధించే దిశ లో ఒక శుభారంభం గా దేశం చూస్తున్నది అంటూ ప్రధాన మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు. "భావి అమృత్ కాల్ దృష్టి కోణం లో నుండి ఈ బడ్జెటు ను పరిశీలించడం మరియు బేరీజు వేయడం జరుగుతోంది, దేశ పౌరులు వారి ని వారు ఈ లక్ష్యాల తో ముడిపడి రాబోయే 25 సంవత్సరాల వైపు చూస్తున్నారు ఇది దేశానికి ఒక శుభ సంకేతం గా ఉంది." అని ఆయన అన్నారు.

గడచిన తొమ్మిది సంవత్సరాల లో మహిళ ల నాయకత్వం లో అభివృద్ధి తాలూకు దృష్టి కోణం తో దేశం ముందుకు కదిలింది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. భారతదేశం ఈ ప్రయాసల ను ప్రపంచ రంగస్థలం వరకు తీసుకొని పోతున్నది, ఎందుకంటే భారతదేశం జి-20 సమావేశాని కి అధ్యక్ష తను వహిస్తూ ప్రపంచం లో తన స్థితి ని ప్రముఖంగా చాటిచెబుతున్నది అని ఆయన వివరించారు. ఈ సంవత్సరం తీసుకు వచ్చిన బడ్జెటు మహిళ ల నేతృత్వం లో అభివృద్ధి యొక్క ప్రయాసల కు కొత్త గతి ని ఇస్తుంది అని ఆయన అన్నారు.

దృఢనిశ్చయం, ఇచ్ఛాశక్తి, కల్పన శక్తి, లక్ష్యాల ను అందుకోవడం కోసం పాటుపడేటటువంటి సామర్థ్యం మరియు కఠోర పరిశ్రమ అనేవి నారీ శక్తి యొక్క సూచిక లు అని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, వీటిని 'మాతృ శక్తి' యొక్క ప్రతిబింబం గా అభివర్ణించారు. ఈ గుణాలు ఈ శతాబ్దం లో భారతదేశం యొక్క వేగాన్ని మరియు విస్తృతి ని పెంపు చేయడం లో ఒక ప్రముఖమైనటువంటి పాత్ర ను పోషిస్తున్నాయి అని ఆయన అన్నారు.ప్రస్తుతం మహిళ ల సాధికారిత తాలూకు ప్రయాస ల ఫలితాలు స్పష్టం గా కనపడుతున్నాయని, మరి మనం దేశ సామాజిక జీవనం లో ఒక క్రాంతికారి పరివర్తన ను అనుభవం లోకి తెచ్చుకొంటున్నామని ప్రధాన మంత్రి అన్నారు. పురుషుల తో పోల్చినప్పుడు మహిళ ల సంఖ్య పెరుగుతోంది; మరి ఉన్నత పాఠశాల స్థాయి తరువాతి విద్యాభ్యాసం లో బాలిక ల సంఖ్య సైతం గడచిన తొమ్మిది పదేళ్ల లో మూడింతలు అయిపోయింది అని ఆయన అన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజినీరింగ్ మరియు గణితశాస్త్రం సబ్జెక్టుల లో చేరుతున్న బాలికల సంఖ్య ప్రస్తుతం 43 శాతం గా ఉంది. ఇది అమెరికా, యుకె మరియు జర్మనీ వంటి దేశాల లో కంటె ఎక్కువ. వైద్యచికిత్స, క్రీడలు, వాణిజ్యం లేదా రాజకీయాల వంటి రంగాల లో మహిళ ల భాగస్వామ్యం పెంపు ఒక్కటే కాకుండా వారు ముందడుగు వేసి నాయకత్వాన్ని కూడా వహిస్తున్నారు అని ఆయన అన్నారు.

ముద్ర రుణాల లబ్ధిదారుల లో 70 శాతం లాభార్థులు గా మహిళలే ఉన్నారన్న సంగతి ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇదే విధం గా, మహిళ లు 'స్వనిధి' లో భాగం గా ఎటువంటి పూచీకత్తు లేకుండా మంజూరయ్యే రుణ పథకాల, పశు పోషణ, మత్స్య పోషణ, గ్రామీణ పరిశ్రమలు, ఎఫ్ పిఒ స్ మరియు క్రీడల కు సంబంధించిన పథకాల నుండి లాభపడుతున్నది మహిళలే అని ఆయన అన్నారు.

"దేశ జనాభా లో సగం సంఖ్య లో ఉన్న మహిళల తోడ్పాటు తో మనం ఎలా ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవచ్చు, మరి మహిళా శక్తి యొక్క సామర్థ్యాన్ని మనం ఎలా పెంచవచ్చు అనేది ఈ బడ్జెటు లో వెల్లడి అవుతున్నాయి." అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మహిళ లు 7.5 శాతం వడ్డీ ని అందుకొనే అవకాశం ఉన్న మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ స్కీము ను గురించి ఆయన ప్రస్తావించారు. "మూడు కోట్ల గృహాల లో చాలా వరకు గృహాలు మహిళల పేరిట ఉన్నాయి. ఈ కారణం గా పిఎమ్ ఆవాస్ యోజన కు ఎనభై వేల కోట్ల రూపాయలు కేటాయించడం అనేది మహిళా సాధికారిత దిశ లో వేసినటువంటి ఒక అడుగు అని చెప్పాలి." అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మహిళల కు వారి పేరిట ఎటువంటి సంపత్తి లేకపోవడం అనేది ఒక సంప్రదాయం గా నెలకొన్న స్థితి అందరికి తెలిసిందే; అయితే, పిఎమ్ ఆవాస్ తాలూకు మహిళా సాధికారిత కల్పన సంబంధి దృష్టి కోణాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. "కుటుంబం తీసుకొనేటటువంటి ఆర్థిక నిర్ణయాల లో మహిళల కు ఒక కొత్త వాణి ని పిఎమ్ ఆవాస్ ఇచ్చింది" అని ఆయన అన్నారు.

స్వయం సహాయ సమూహాల లో కొత్త యూనికార్న్ స్ ను తయారు చేయడాని కి వీలుగా ఆయా స్వయం సహాయ సమూహాల కు సమర్థన ను అందించడం జరుగుతుందన్న ప్రకటన ను గురించి ప్రధాన మంత్రి తెలియజేశారు. మారుతున్న పరిస్థితుల ను దృష్టి లో పెట్టుకొని మహిళల కు సాధికారిత కల్పన కోసం దేశం యొక్క దార్శనికత ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. ప్రస్తుతం వ్యవసాయేతర వ్యాపారాలు అయిదింటి లో ఒక వ్యాపారాన్ని మహిళ లు నిర్వహిస్తున్నారు. గడచిన తొమ్మిది సంవత్సరాల లో ఏడు కోట్ల మంది కి పైగా మహిళలు స్వయం సహాయ సమూహాల లో భాగస్తులు అయ్యారు. ఈ స్వయం సహాయ సమూహాలు 6.25 లక్షల కోట్ల రూపాయల విలువ గల రుణాల ను తీసుకొన్నాయంటే వాటి వేల్యూ చైన్ ను వాటి కి అవసరపడ్డ మూలధనాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చును అని ఆయన అన్నారు.

ఈ మహిళ లు చిన్న నవ పారిశ్రామికవేత్త ల వలె దేశాని కి తోడ్పాటు ను అందించడం ఒక్కటే కాకుండా దక్షత కలిగిన రిసోర్స్ పర్సన్స్ గా కూడా నడుచుకొంటున్నారు అని ప్రధాన మంత్రి తెలిపారు. పల్లెల లో అభివృద్ధి పరం గా కొత్త కొత్త కోణాల ను ఆవిష్కరిస్తున్న బ్యాంకు సఖి, కృషి సఖి మరియు పశు సఖి కార్యక్రమాల ను గురించి ఆయన ప్రస్తావించారు.సహకార రంగం లో మార్పు మరియు ఈ రంగం లో మహిళ ల భూమిక ను గురించి కూడా ప్రధాన మంత్రి వివరించారు. "రాబోయే సంవత్సరాల లో మొత్తం 2 లక్షల పైచిలుకు బహుళ ఉద్దేశ్యాల తో కూడినటువంటి సహకార సంఘాల ను, పాడి సంబంధి సహకార సంఘాల ను, చేపల పెంపకాని కి సంబంధించిన సహకార సంఘాల ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రాకృతిక వ్యవసాయం తో ఒక కోటి మంది రైతుల ను జోడించాలి అనేటటువంటి ఒక లక్ష్యాన్ని పెట్టుకోవడమైంది. దీనిలో మహిళా రైతులు మరియు ఉత్పాదక సమూహాలు ఒక పెద్ద పాత్ర ను పోషించ గలుగుతాయి." అని ప్రధాన మంత్రి అన్నారు.

'శ్రీ అన్నాన్ని' ప్రోత్సహించడం లో మహిళా స్వయం సహాయ సమూహాల పాత్ర ను గురించి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు. 'శ్రీ అన్న' విషయం లో సాంప్రదాయిక అనుభవాన్ని కలిగి వున్నటువంటి ఒక కోటి మంది కి పైగా ఆదివాసి మహిళ లు ఈ స్వయం సహాయ సమూహాల లో భాగం అయ్యారు అని ఆయన చెప్పారు. " మనం 'శ్రీ అన్నం' మొదలుకొని దాని నుండి తయారు చేసిన ఇతర ఆహార పదార్థాల మార్కెటింగ్ కు సంబంధించిన అవకాశాల ను వినియోగించుకోవాలి. అనేక చోట్ల, ప్రభుత్వ సంస్థలు చిన్న అటవీ ఉత్పాదనల ప్రాసెసింగ్ లో సాయాన్ని అందిస్తున్నాయి, మరి ఆ ఉత్పాదనల ను బజారు కు చేరవేస్తున్నాయి. ప్రస్తుతం, సుదూర ప్రాంతాల లో అనేక స్వయం సహాయ సమూహాల ను ఏర్పాటు చేయడం జరిగింది. మనం వీటి ని మరింత గా విస్తరించవలసి ఉంది." అని ఆయన అన్నారు.నైపుణ్యాల అభివృద్ధి తాలూకు ఆవశ్యకత ను గురించి ప్రధాన మంత్రి నొక్కిచెప్తూ, ఈ బడ్జెటు లో తీసుకు వచ్చిన విశ్వకర్మ స్కీము ఒక ప్రధానమైనటువంటి పాత్ర ను పోషిస్తుంది. మరి అది ఒక వంతెన వలె పనిచేస్తుంది. ఆ స్కీము లోని అవకాశాల ను మహిళల కు సాధికారిత కల్పన కై ఉపయోగించు కోవలసిన అవసరం ఉంది. ఇదే విధం గా, జిఇఎమ్ (ఉవఓ) మరియు ఇ-కామర్స్ లు మహిళల కు వ్యాపార అవకాశాల ను విస్తరింప చేసే మాధ్యమాలు గా మారుతున్నాయి. శిక్షణ లో నూతన సాంకేతిక పద్ధతుల కు ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరగాలి; స్వయం సహాయ సమూహాల లో ఈ పనినే చేయడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మరియు సబ్ కా ప్రయాస్' అనే భావన తో ముందుకు సాగుతోంది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. దేశం యొక్క కుమార్తె లు దేశ భద్రత సంబంధి భూమికల ను పోషిస్తుండడాన్ని, మరి రాఫేల్ విమానాల ను వారు నడుపుతుండడాన్ని మనం చూడవచ్చును. ఇంకా వారు నవ పారిశ్రామికవేత్తలు కావడాన్ని, నిర్ణయాల ను తీసుకొంటుండడాన్ని మరియు నష్టభయాల కు సైతం సై అంటుండడాన్ని.. ఇవన్నీ గమనిస్తు న్నప్పుడు వారి ని గురించినటువంటి ఆలోచనల లో మార్పు వచ్చేస్తుంది అని ఆయన అన్నారు. నాగాలాండ్ లో మొట్ట మొదటిసారి గా ఇద్దరు మహిళల ను ఎమ్‌ఎల్ఎ లుగా ఇటీవల ఎన్నికవడం గురించి ఆయన ప్రస్తావించారు. "ఆ ఇరువురి లో ఒకరు మంత్రి గా పదవీప్రమాణాన్ని కూడా స్వీకరించార"ని ఆయన అన్నారు. మహిళ ల గౌరవాని కి సంబంధించిన హోదాల ను పెంచడం ద్వారా మరియు సమానత్వ భావన ను పెంపొం దింప చేయడం ద్వారా మాత్రమే భారతదేశం ముందడుగు వేయగలుగుతుంది. అందరు మహిళలు, సోదరీమణులు, కుమార్తెల దారి లో అడ్డువచ్చే అన్ని బాధల ను తొలగించడం కోసం మీరంతా దృఢం గా ముందంజ వేయండి అంటూ నేను పిలుపు ను ఇస్తున్నాను" అని ఆయన అన్నారు. మహిళ ల అంతర్జాతీయ దినం సందర్భం లో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము వ్రాసిన ఒక వ్యాసం నుండి కొంత భాగాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగించారు. రాష్ట్రపతి ఇలా వ్రాశారు, "పురోగతి ని వేగిర పరచే బాధ్యత మన మీద, మనలో ప్రతి ఒక్కరి మీద ఉంది. ఈ కారణం గా, ఈ రోజు న, నేను మీలో ప్రతి ఒక్కరి కి చేసే విజ్ఞప్తి ఏమిటి అంటే అది మీరు స్వయంగా మీలో, మీ కుటుంబం లో, మీ ఇరుగుపొరుగు వారి లో గాని లేదా మీరు పని చేసే స్థానం లో గాని కనీసం ఒక మార్పు ను తీసుకు వచ్చేందుకు సంకల్పాన్ని తీసుకోండి.. అది ఎటువంటి మార్పు అంటే అది ఏ బాలిక మోము లోనైనా చిరునవ్వు ను తీసుకు వచ్చేటటువంటి మార్పు; అది ఎటువంటి మార్పు అంటే అది జీవనం లో ముందుకు సాగిపోయేందుకు ఆ బాలిక కు గల అవకాశాల ను మెరుగు పరచేటటు వంటి మార్పు అన్నమాట. ఈ ఒకే అభ్యర్థన ను, నేను ఇంతకు ముందు చెప్పినట్లు గా, నేరు గా నా అంతరం గం లో నుండి మీకు మనవి చేస్తున్నాను."

# ఈ నెల 28న బార్ అసోసియేషన్ ఎన్నికలు

## - ఎన్నికల అధికారి గుడిసె సదానందం



రాజన్న సిరిసిల్ల, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ ను శుక్రవారం విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా 87 మంది న్యాయవాదుల ఓటర్ జాబితాను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జాబితా ప్రకారం ఈ నెల 28న వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 24న నామినేషన్ స్వీకరణ, పరిశీలన ఉంటుందని, 25న నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. 25 నుంచి 27 వరకు ప్రచారం చేసుకునే వీలు కల్పించామని ఆయన తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనానికి భూమి పూజ



రాజన్న సిరిసిల్ల, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణంకు శుక్రవారం గ్రామ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, పాక్స్ చేర్మెన్ రేగులపాటి కృష్ణదేవరావు భూమి పూజ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, పాక్స్ చేర్మెన్ నాంపల్లి సల్మాన్ రెడ్డి, ఆర్డీవో పవన్ కుమార్, వార్డ్ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి, అయ్యోరుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రచయిత-వ్యాపారవేత్త రామ్ కె శర్మ పుస్తకం కర్మ ఆవిష్కరణ



హైదరాబాద్, మార్చి 10:మన జీవితంలోని వివిధ కోణాలను మన చర్యలు లేదా కర్మ ఎలా ప్రభావితం చేస్తుంది అనేది ఒక ప్రత్యేక ఫంక్షన్‌లో తన పుస్తకం కర్మ క్రియేట్ యువర్ ఓన్ డెస్టినీ ఆవిష్కరణ సందర్భంగా రచయిత మరియు వ్యవస్థాపకుడు రామ్ కె శర్మతో పరస్పర చర్చలో ప్రధానాంశం. కోల్‌కతాకు చెందిన ప్రభుత్వేతర సంస్థ, ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ నిర్వహించింది.పశ్చిమ బెంగాల్ విద్యుత్, గృహనిర్మాణం, యువజన సేవలు మరియు క్రీడల శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ మరియు గౌరవ అతిథిగ సంజీవ్‌పురి, ఎఐ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, సమావేశం సమక్షంలో ఈ పుస్తకాన్ని అధికారికం గా ఆవిష్కరించారు. పుస్తక ప్రియులు, సాహిత్యాభిమానులు, ఆధ్యాత్మికవేత్తలు ఇతర ప్రముఖులు. తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవలో భాగంగా శ్రీ సిమెంట్ లిమిటెడ్ మద్దతుతో పుస్తక విడుదల కార్యక్రమాన్ని ఐటిసి రాయల్ బెంగాల్ నిర్వహించింది.రచయిత–వ్యాపారవేత్త రామ్ కె శర్మ మాట్లాడుతూ, "నా పుస్తకం జీవితంలోని ప్రతి కోణాన్ని లేదా కర్మ పరిస్థితులను స్పృశిస్తుంది. నేను కర్మను వివిధ అంశాలుగా విభజించాను మీ కుటుంబం, పిల్లలు, సంబంధాలు, వ్యాపారం ప్రతిదానిపై అది ఎలా ప్రభావం చూపుతుందో వివరించడానికి ప్రయత్నించాను."కర్మ అనే అంశంపై చాలా పుస్తకాలు వచ్చినప్పటికీ, రచయిత తన పుస్తకం ప్రకృతిలో అనుభవపూర్వకమైనదని – తన సుదీర్ఘ సంవత్సరాల వైవిధ్యమైన జీవిత అనుభవాల ఫలితం అందువల్ల ఒక రకమైన జీవిత మార్గదర్శిని అని వెల్లడించారు. నాగ్‌పూర్‌లోని ఎహసాస్ ఉమెన్‌కి చెందిన సంభాషణ కర్త, జ్యోతికపూర్, రచయిత రామ్ కె శర్మ నిశ్చితార్థం – 100 ఏళ్ల నాటి నేచర్ క్యూర్ కంపెనీ బైద్యనాథ్ మేనేజింగ్ డైరెక్టర్ – ఒక తీవ్రమైన చర్చలో ప్రేక్షకులను ఆలోచనాత్మక మూడ్‌లో లోతుగా మునిగిపోయేలా చేసింది. వారి చర్యల కారణం , ప్రభావం కారణంగా కర్మ కదిలింది. ఐటిసి, సీఎండీ , సంజీవ్‌పురి మాట్లాడుతూ, "చాలా కష్టమైన సంక్లిష్టమైన అంశాన్ని పరిశోధించి, రచయిత దృక్కోణం నుండి సరళమైన పదాలలో వివరించే మనోహరమైన పుస్తకం. ఇది టైమ్‌లెస్ విలువల గురించి మాట్లాడుతుంది ఈ అద్భుతమైన ఈవెంట్‌ను నిర్వహించి, మమ్మల్ని సుసంపన్నం చేసినందుకు ప్రభాఖైతాన్ ఫౌండేషన్‌కి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నా ను.సంభాషణకర్త జ్యోతికపూర్ స్వేచ్ఛా–ప్రవాహ చర్చ సమాచారం అంతర్దృష్టి తో కూడుకున్నది, ప్రేక్షకులకు కుటుంబ కర్మ, భార్యాభర్తల కర్మ, కార్పొరేట్ కర్మ, సంపద కోసం కర్మ, స్వస్థత కర్మ, కర్మ ఆహారం, దైవిక కర్మ మొదలైన అనేక రకాల కర్మలను పరిచయం చేశారు. రచయిత తన పుస్తకంలో సుదీర్ఘంగా రాశారు. పుస్తకం సానుకూల ఫలితాలను పొందడానికి అర్థవంతమైన చర్యల ద్వారా ఒకరి జీవితాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్న గణన మరియు మార్గదర్శకం అని ఆవిష్కరణకు హాజరైన వక్తలు వెల్లడించారు.

# సాధికారత హ్యాపీ నెస్ ఫర్ హర్ : నెక్సస్




హైదరాబాద్, మార్చి 10:ప్రసిద్ధ కోట్‌లలో ఒకటి ఇలా చెబుతోంది ఒక స్త్రీకి విద్యాబుద్ధులు ఉంటే, ఒక తరానికి అవగాహన కల్పిస్తారు." అని – బ్రిగమ్ యంగ్. అన్నారు, నెక్సస్ హైదరాబాద్ మాల్ మహిళలకు సాధికారత, విద్యను ఒక ప్రత్యేకమైన మార్గంలో అందించడానికి మార్గం సుగమం చేసింది. మాల్ తన దీర్ఘకాలిక సి ఎస్ ఆర్ ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంది– చహ్యాపీ నెస్ ఫర్ హర్ : నెక్సస్ హైదరాబాద్ మాల్ ఇది ఆరోగ్యం, పరిశుభ్రత ఆరోగ్యానికి సంబంధించిన వివిధ సమస్యలపై మహిళలకు సాధికారత అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఉదాత్త ప్రచారానికి నిబద్ధతలో భాగంగా నెక్సస్ హైదరాబాద్ మాల్ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ, మహిళలను ప్రభావితం చేసే సామాజిక మరియు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడానికి చొరవ చూపుతుందని నెక్సస్ మాల్ యాజమన్యం తెలిపింది. మన సమాజంలో అభివృద్ధి చెందని సంఘం. మొదటి దశగా, నెక్సస్ హైదరాబాద్ మాల్ మహిళా సాధికారతను ప్రదర్శించడానికి ఆర్ట్ గ్యాలరీని ప్రారంభించేందుకు 'గుడ్‌క్లాప్'తో చేతులు కలిపింది. మార్చి 8న మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా, ది మాల్ మాల్ ఆవరణలో అనేక రకాల కార్యకలాపాలను ఏర్పాటు చేసింది, అలాగే రొమ్ము క్యాన్సర్ ప్రమాదాలు మరియు నివారణ చర్యల గురించి మహిళలందరికీ అవగాహన కల్పించేందుకు క్యాన్సర్ మిత్రర్‌తో కలిసి స్క్రీనింగ్ క్యాంపును ఏర్పాటు చేసింది. సమాజంలో చహ్యాపీ నెస్ ఫర్ హర్ : నెక్సస్ హైదరాబాద్ మాల్ మహిళా సాధికార వ్యాప్తి కోసం మాల్ ప్రయత్నాలను కొనసాగిస్తుంది. మాల్ మేనేజ్‌మెంట్ మాల్‌లో 120 మంది మహిళా ఉద్యోగులను నియమించింది. హైదరాబాద్ మాల్ మాల్‌లోని వివిధ రిటైల్ అవుట్‌లెట్‌లలో మొత్తం 450 మంది మహిళా సిబ్బందిని నియమించుకున్నారని వారిలో కొందరు స్టోర్ మేనేజర్‌లుగా స్టోర్‌లకు నాయకత్వం వహిస్తున్నారని పేర్కొనడం గర్వంగా ఉంది.

# స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం: నలుగురిని అరెస్ట్

అమరావతి మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఈడీ పేర్కొంది. ఈ కేసులో మొత్తం నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్న ఈడీ అధికారులు తెలిపారు. సీమెన్స్ సంస్థ మాజీ ఎండీ సౌమ్యాద్రిశేఖర్ బోస్ అరెస్ట్‌తోపాటు డిజైన్ టెక్ ఎండీ వికాస్ వినాయక్, పీవీఎస్‌పీఐడీ స్కిల్ సీఈవో ముకుల్‌చంద్ అగర్వాల్, సారా చార్టెర్డ్ అసోసియేట్స్‌కు చెందిన సురేష్ గోయల్‌ను అరెస్ట్ చేసినట్లు ఈడీ అధికారులు చెప్పారు. నిందితులను విశాఖ ఈడీ కోర్టులో హాజరుపర్చినట్లు (అధికారులు వెల్లడించారు.

# పాక్‌లో హిందూ విద్యార్థులకు గాయాలు.. హోలీ వేడుకలను అడ్డుకుని వారిపై దాడి

న్యూఢిల్లీ, మార్చి 10:పాకిస్థాన్‌లోని హిందూ విద్యార్థులపై దాడి జరిగింది. హోలీ వేడుకలను ముస్లిం విద్యార్థులు అడ్డుకోవడంతో సుమారు 15 మంది హిందూ విద్యార్థులు గాయపడ్డారు. లాహోర్‌లోని పంజాబ్ యూనివర్సిటీ లా కాలేజీ వద్ద ఈ సంఘటన జరిగింది. సోమవారం సుమారు 30 మంది హిందూ విద్యార్థులు హోలీ జరుపుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఇస్లామి జమియాత్ తుల్బా (ఐజేటీ)కు చెందిన కార్యకర్తలు హోలీ జరుపుకోకుండా హిందూ విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో ఇది ఘర్షణకు దారి తీయగా 15 మంది హిందూ విద్యార్థులు గాయపడ్డారు.

కాగా, హోలీ వేడుకల కోసం యూనివర్సిటీ అధికారుల నుంచి ముందస్తుగా అనుమతి తీసుకున్నప్పటికీ ముస్లిం విద్యార్థులు బలవంతంగా అడ్డుకున్నారని హిందూ విద్యార్థులు ఆరోపించారు. తమపై జరిగిన దాడిని నిరసిస్తూ వీసీ కార్యాలయం వద్ద నిరసన చేయగా సెక్యూరిటీ గార్డులు కూడా కొట్టారని వాపోయారు. ఈ నేపథ్యంలో ఐజేటీ, సెక్యూరిటీ సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అయితే పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదని హిందూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు ఈ సంఘటనలో తమ ప్రమేయం లేదని పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ఐజేటీ ప్రతినిధి ఇబ్రహీం షాహిద్ తెలిపారు. అలాగే లా కాలేజీ గార్డెన్‌లో హోలీ జరుపుకునేందుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని పంజాబ్ యూనివర్సిటీ ప్రతినిధి చెప్పారు. హిందూ విద్యార్థులు హోలీని లోపల జరుపుకుని ఉంటే ఎలాంటి సమస్య ఉండేది కాదన్నారు. వారిపై దాడి జరిగిన సంఘటనపై దర్యాప్తునకు వీసీ ఆదేశించినట్లు వెల్లడించారు.

# ఆ కారణం వల్లే జబర్దస్త్ నుంచి బయటకు వచ్చేసిన వేణు

హైదరాబాద్, మార్చి 10: వేణు ఎల్దండి.. ప్రస్తుతం ఇండస్ట్రీలో మార్మోగిపోతున్న పేరిది. కమెడియన్‌గా తెలుగు వారికి సుపరిచమైన వేణు, జబర్దస్త్‌తో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నాడు. వేణు వండర్స్ అనే టీమ్‌కు లీడర్‌గా వ్యవహరించి నవ్వులు పంచాడు. ఇక ఇటీవలే వేణు బలగం సినిమాతో దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలోనే సక్సెస్ అయ్యాడు. ఫ్యామిలీ ఎమోషన్స్‌ను, తెలంగాణ సంస్కృతిని తెరమీద ఆవిష్కరించిన తీరుకు వేణుకు ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. కాగా వేణుకు ఎంతో పాపులారిటీ తెచ్చిపెట్టిన జబర్దస్త్ నుంచి హఠాత్తుగా బయటకు రావడంపై ఎన్నో రకాల రూమర్స్ వచ్చాయి.మల్లేమాలతో విభేదాల కారణంగానే బజర్దస్త్ నుంచి బయటకు వచ్చినట్లు వార్తలు వినిపించాయి. తా జాగా ఆ వార్తలపై వేణు స్పందిం చాడు. విభేదాల కారణంగా తను జబర్దస్త్ నుంచి బయటకు వచ్చానన్న వార్తల్లో నిజం లేదని, కేవలం సిని మాపై ఇష్టంతోనే ఆ షోను వదిలేసా నని చెప్పాడు. మొదటి నుంచి తన లక్ష్యం సినిమానే అని, ఫుల్ టైమ్ సినిమాల్లో రాణిం చాలనే కోరికతోనే ఆ షోను వీడానని చెప్పుకొచ్చాడు. తను ఉన్న టైమ్‌లో రేటింగ్ బాగాఉండేదని, ఆదాయం కూడా బాగానే వచ్చేదని కానీ, సినిమాల కోసం బయటకు వచ్చేయాల్సి వచ్చిందని వేణు చెప్పుకొచ్చాడు.

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలకు.. వ్యాపారులకు..హోటళ్లకు వెసులుబాటు కల్పించండి

## -ఇఫ్తార్..నమాజ్ వేళల్లో ట్రాఫిక్ చలాన్లు విధించకండి
## -జిల్లా పోలీసు కమిషనర్ కు ఎంఐఎం పార్టీ వినతిపత్రం



కరీంనగర్, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తరావీహ్ నమాజ్ చేసుకోవడానికి, అన్ని రకాల వ్యాపార వర్గాలకు రాత్రి వేళల్లో వెసులుబాటు కల్పించాలని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు జిల్లా పోలీసు కమిషనర్ సుబ్బారాయుడు కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రంజాన్ మాసంలో ఐదు పూటల నమాజ్ వేళల్లో..ఇఫ్తార్ ఉపవాస దీక్ష ముగింపు సమయంలో మస్జిద్ లకు ముస్లింలు తొందరగా వెళుతారు కాబట్టి హెల్మెట్ కోసం ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తీయకుండా..చలాన్లు వేయకుండా సహకరించాలని, రాత్రి పూట తరావీహ్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనల కోసం, ముస్లింలకు మస్జిద్ ల వద్ద రాత్రి వేళల్లో వెసులుబాటు కల్పించాలని, నగరంలోని కిరాణం షాపులు, చికెన్, మటన్ సెంటర్లు,వీధి వ్యాపారులకు, పండ్ల దుకాణాలకు, హోటళ్లు, టీ పాయింట్లు, హరీస్, హలీం స్టాళ్ల రాత్రి వేళల్లో నిర్వహించుకోవడానికి మినహాయింపు ఇవ్వాలని పోలీసు కమిషనర్ ను కోరారు. వేసవికాలం కారణంగా నమాజ్ వేళల్లో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఎన్పీడిసిఎల్ ఎస్ ఈకి సైతం వినతిపత్రం అందజేశారు. కాగా ఎంఐఎం నేతల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన మాట విదితమే. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోశాధికారి ఇబ్రహీం బియబాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అఖీల్ ఫిరోజ్, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా అజర్ దబీర్, సాజిద్, అజీముల్లాహ్ ఖాన్, సాజిద్ మాజిద్, అంజద్ ఖాన్, కరీంఖాన్, హబీబ్ ఖాద్రీ తదితరులు ఉన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో ఆలమ్ని టాక్స్ కార్యక్రమం

## -విద్యార్థులకు పలు అంశాలపై దిశానిర్దేశం




రాజన్న సిరిసిల్ల, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఆలమ్ని టాక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగము పూర్వ విద్యార్థి గాజుల శరత్ కుమార్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగము చేసి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో వచ్చే ఎత్తు పల్లాలను ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం0తో ఎదుర్కోవాలన్నారు. ఆత్మ పరిశీలన చేసుకొని తమ సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతర కృషితో వాటిని సాధించాలన్నారు. సిరిసిల్ల పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా విద్య, నిట్ వరంగల్ లో ఉన్నత విద్య తన జీవితంలో విజయానికి గట్టి పునాది నిర్మించాయన్నారు. 1996–99 సంవత్సరములో సిరిసిల్ల పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లమా పూర్తిచేసి, నిట్ వరంగల్ లో బీ.టెక్ పూర్తిచేశానని, ఆరు సంవత్సరాల పాటు ఒరాకిల్ కంపనీలో, 9 సంవత్సరాలు ఇంగ్లాండ్ లో సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో యూకే సాఫ్ట్ వేర్ కంపనీకి మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎలక్ట్రికల్ విద్యార్థులు కంప్యూటర్ రంగంలో ఉద్యోగాల కొరకు, ప్రోగ్రామింగ్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. కమ్యునికేషన్ నైపుణ్యాలు, ప్రజెంటేషన్ నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలన్నారు. నిరంతరంగా క్రొత్త విషయాలను నేర్చుకోవాలన్నారు. తార్కికంగా, క్లిష్టంగా ఆలోచించడం నేర్చుకోవలన్నారు. ఈ సందర్భంగా గాజుల శరత్ కుమార్ కళాశాల గ్రంథాలయానికి 30 వేల రూపాయల విలువైన ఈసెట్ ప్రవేశ పరీక్ష పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ విభాగ శాఖాధిపతి పూసపాటి శ్రీదేవి, ఎలక్ట్రికల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే ఆడపిల్లలకు ఆత్మరక్షణకు దోహదపడుతుంది దోహదపడుతోంది

## -జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ
## -ఇంటర్ రాష్ట్ర కరాటే పోటీల బ్రోచర్ల ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల, మార్చి 10: (నేటినిజం ప్రతినిధి): కరాటే ఆడపిల్లలకు ఆత్మరక్షణకు ఒక ఆయుధంలా దోహదపడుతోందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మూడవ ఇంటర్ రాష్ట్ర కరాటే పోటీల బ్రోచర్స్ లను జెడ్పీ క్యాంపు కార్యాలయంలో కరాటే ఛాంపియన్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి అమ్మాయి కరాటే శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒక నెల కరాటే శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఆడపిల్లలు, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, సఖీ కేంద్రం లాంటివి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, అయినప్పటికి ఆడపిల్లలు కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం అని, కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కరాటే అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ నెల 12న వేములవాడలో జరగబోయే కరాటే పోటీలలో అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే టోర్నమెంట్ చీఫ్ అడ్వైజర్, ఇంటర్నేషనల్ కోచ్ కే వసంత్ కుమార్, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ అబ్దుల్ మన్నాన్, కరాటే ఇన్స్ట్రక్టర్లు మంగళగిరి శ్రీనివాస్, రాజేశం గౌడ్, లోలపు రాజు, దండుగుల దేవరాజు, ఎం. తిరుపతి, కనక కరపు రాజశేఖర్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి- ఎంపీపీ బైరగోని లావణ్య



హైదరాబాద్, మార్చి 10:మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు, మండలంలో రామన్నపేట గ్రామంలో ఉపాధి హామీ ద్వారా రూపాయలు 20 లక్షల తో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్ దమ్మ అంజయ్య తో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు, గ్రామాల్లోని మౌలిక వసతుల కోసం నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు, స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్నారన్నారు , ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మర్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్. సర్పంచులు లింగంపల్లి కరుణాకర్.రాపల్లి గంగాదర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య. కో ఆప్షన్ సభ్యులు కమలాకర్. ఎంపీడీవో రవీందర్. ఏపీవో ప్రదీప్. నాయకులు దేవయ్య పోతురాజు నగేష్,తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు




Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.